



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






సంపుటి: 04 సంచిక: 216 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 15 ఆదివారం సెప్టెంబరు 2024 పేజీలు: 13 వెల: రూ. 6/-


# 2019కి ముందు తర్వాత?



పార్టీ మూడోసారి అధికారంలోకి వచ్చాక గతం ఒక తీపి జ్ఞాపకంగానే మిగిలిపోతుందనే టాక్ వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీలో ప్రారంభమైన విభేదాలు? ఇప్పటికీ సమసిపోలేదని తాజా ఉదంతాలు రుజువు చేస్తున్నాయి.ఇతర పార్టీల నుంచి బీజేపీలోకి వచ్చిన నేతల్లో కొందరు తమకు సరైన గౌరవం దక్కడం లేదని నిత్యం అసంతృప్తితో రగిలిపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డికి తగిన ప్రొటోకాల్ ఇవ్వడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు

## కమలంలో గ్రూపులు... వర్గాలు

### అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రారంభమైన విబేధాలు

### అసంతృప్తితో రగిలిపోతోన్న వలస నేతలు

### పాత, కొత్త నేతల మధ్య కొరవడిన సమన్వయం

### తగిన ప్రోటోకాల్ లేదంటూ బీజేఎల్పీ నేత విమర్శలు

హైదరాబాద్, సెప్టెంబర్ 14, తెలంగాణ బీజేపీలో నేతల మధ్య భేదాభిప్రాయాలు తీవ్రమవుతున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఎంతో క్రమశిక్షణ గల కమలం పార్టీని ప్రస్తుతం రెండుగా విభజించి చెబుతున్నారు. 2019కి ముందు 2019 తరువాత బీజేపీ అంటూ పార్టీని రెండుగా విభజిస్తున్నారు. కేంద్రంలో బీజేపీ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాతే తెలంగాణలో ఆ పార్టీ బలోపేతమవుతూ వచ్చింది. 2019లో తెలంగాణ నుంచి నాలుగు ఎంపీలు గెలవడంతో కమలం పార్టీలో చేరికలు ఎక్కువయ్యాయి. ఇక ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఉండగా చేసిన ప్రజా

మిగతా 2లో

జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదం

## చివరి శ్వాస తీసుకుంటోంది

### ప్రజల భవిష్యత్తును నిర్ణయించేది ఈ ఎన్నికలే

### కొత్త నాయకత్వాన్ని ఎదగనివ్వని పరివారవాదులు

### ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ

జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదం చివరి శ్వాస తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్ లాంటి అందమైన ప్రాంతాన్ని వారసత్వ రాజకీయాలు దెబ్బతీశాయని విమర్శించారు. అందుకే పరివారవాదుల రాజకీయాలను ఎదుర్కోవడానికి తమ ప్రభుత్వం కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించిందని తెలిపారు

2



మహమ్మద్ ప్రవక్త బోధనలు

## యావత్ మానవాళికి దిక్సూచి

### శాంతియుత జీవనే అన్నీ మతగ్రంధాల సారంశం

### సీఎం రేవంత్ రెడ్డి




## సీతారాం ఏచూరి అంతిమ యాత్ర

### భౌతికకాయం ఎయిమ్స్‌కు అప్పగింత



సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని దిల్లీ ఎయిమ్స్‌కు అప్పగించారు. ఆయన కోరిక మేరకు బోధన, పరిశోధన అవసరాల కోసం ఏచూరి పార్థివదేహాన్ని ఎయిమ్స్‌కు అప్పగించినట్లు కుటుంబసభ్యులు, సీపీఎం నేతలు వెల్లడించారు.

2

## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

### ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ పంపుసెట్లకు సోలార్

### ప్రతి ఇంటికీ సోలార్ ప్యానల్ ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళిక

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2



# హత్యాయత్నం కేసు నమోదు

### రెండు రోజులుగా హైదరాబాద్‌లో ఉత్కంఠ పరిస్థితులు

### సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం

### ఇరువురి ఎమ్మెల్యేల వివాదంలో మరో మలుపు

### ఆరికెపూడి గాంధీ, తమ్ముడు, తనయుడు, కార్పోరేటర్లపై కేసు



హైదరాబాద్, సెప్టెంబర్ 14, మూడు రోజులు తెలంగాణ రాజకీయాలను కాకా పుట్టిస్తున్న అరికెపూడి గాంధీ, కౌశిక్ రెడ్డి వివాదం మరో మలుపు తిరిగింది. కౌశిక్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్య తీసుకున్నారు. గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఆయనతోపాటు కుమారుడు, మరో ఇద్దరు నేతలను కూడా ఈ కేసులో చేర్చారు. పీఏసీ ఛైర్మన్‌గా చేయడం వివాదం మొదలైంది. పార్టీ ఫిరాయించిన వారిపై చర్యలు తీసుకోవడం మానేసి వారికి పదవులు ఇవ్వడం ఏంటని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రశ్నించారు. బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడాని కంటే ముందే వాళ్లంతా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే తాము పంపించిన గాజులు చీర ధరించి ప్రజల్లో తిరగాలని అన్నారు. ఈ క్రమంలో పార్టీ మారిన గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ఇంకా బీఆర్ఎస్‌లో ఉన్నానని చెప్పుకోవడం ఏంటని ప్రశ్నించారు. నిజంగా పార్టీలో ఉంటే తెలంగాణ భవన్‌కు వచ్చి


నోటీసులిచ్చి

## దర్యాప్తు చేయండి

### నిందితుల ఆధారాలను పరిగణలోకి తీసుకొని తుది నివేదిక జత చేయండి

2

### ప్రభుత్వ ఉద్యోగులపై హైడ్రా కేసులో పోలీసులకు హైకోర్టు ఉత్తర్వులు



నోటీసులిచ్చి దర్యాప్తు చేయండి చెరువుల ఆక్రమణలకు సహకరించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ ఉద్యోగులకు నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకున్న తర్వాతే చట్టానికి అనుగుణంగా దర్యాప్తు చేపట్టాలని సైబరాబాద్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## సీతారాం ఏచూరి అంతిమ యాత్ర

ఢిల్లీ: సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని దిల్లీ ఎయిమ్స్‌కు అప్పగించారు. ఆయన కోరిక మేరకు బోధన, పరిశోధన అవసరాల కోసం ఏచూరి పార్థివదేహాన్ని ఎయిమ్స్‌కు అప్పగించినట్లు కుటుంబసభ్యులు, సీపీఎం నేతలు వెల్లడించారు. వామపక్ష యోధుడు, ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతికకాయాన్ని దిల్లీ ఎయిమ్స్‌కు అప్పగించారు. ఆయన కోరిక మేరకు బోధన, పరిశోధన అవసరాల కోసం ఏచూరి పార్థివదేహాన్ని ఎయిమ్స్‌కు అప్పగించినట్లు కుటుంబసభ్యులు, సీపీఎం నేతలు తెలిపారు. అంతకుముందు దిల్లీలోని సీపీఎం ప్రధాన కార్యాలయం ఏకేజీ భవన్ నుంచి దిల్లీ ఎయిమ్స్ వరకు ఏచూరి అంతిమయాత్ర సాగింది. ఈ యాత్రలో ఏచూరి కుటుంబసభ్యులు, పార్టీ శ్రేణులు, ఆయన అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అంతిమయాత్ర సాగిన దారిపొడవునా "కామ్రేడ్ లాల్ సలాం" అంటూ నినాదాలు చేశారు. గతనెల 19న ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌తో దిల్లీ ఎయిమ్స్‌లో చేరిన సీతారాం ఏచూరి, చికిత్స పొందుతూ ఈనెల 12న మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు.

## నోటీసులిచ్చి దర్యాప్తు చేయండి

హైదరాబాద్, సెప్టెంబర్ 14 : చెరువుల ఆక్రమణలకు సహకరించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ ఉద్యోగులకు నోటీసులు ఇచ్చి, వివరణ తీసుకున్న తర్వాతే చట్టానికి అనుగుణంగా దర్యాప్తు చేపట్టాలని సైబరాబాద్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఆక్రమణలను ప్రోత్సహించారని ఆరోపిస్తూ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫిర్యాదు మేరకు ప్రభుత్వ ఉద్యోగులపై గత నెల 30న సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని మేడ్చల్ మలాజిగిరి సర్వే డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, మరో ఉద్యోగి పూల్‌సింగ్ దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ సుజన విచారణ జరిపారు. పిటిషనర్లపై నమోదైన అభియోగాలన్నీ ఏడేండ్లలోపు శిక్ష పడేవైనందున వారికి బీఎన్ఎస్ఎస్‌లోని 35(3) సెక్షన్ కింద నోటీసులు జారీచేసి, వివరణ తీసుకోవాలని అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. నిందితుల ఆధారాలను పరిగణనలోకి తీసుకుని, మెజిస్ట్రేట్‌కు సమర్పించే తుది నివేదికకు జత చేయాలని ఆదేశిస్తూ.. పిటిషన్లపై విచారణ ముగిసినట్టు ప్రకటించింది.

## మహమ్మద్ ప్రవక్త బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి

హైదరాబాద్ : శాంతి, కరుణ, సోదరభావాన్ని చాటి చెప్పే మహమ్మద్ ప్రవక్త బోధనలు యావత్ మానవాళికి దిక్సూచి లాంటివని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రవక్త బోధనలైనా, భగవద్గీత, బైబిల్ సారాంశాలైనా మనకు చెప్పేది మంచి విషయాలే అని, విద్వేషాలు వదిలి శాంతియుతం గా జీవించడమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రస్తుత అధ్యక్షుడు, ప్రముఖ ఇస్లాం పండితుడు, రచయిత మౌ లానా ఖలీద్ సైఫుల్లా రహ్మాని రచించిన 'ప్రాఫెట్ ఫర్ ద వరల్డ్' పుస్తకాన్ని ము ఖ్యమంత్రి ఆవిష్కరించారు. ముహమ్మద్ ప్రవక్త బోధనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించే అవకాశం రావడం తన అదృష్టమని ముఖ్యమంత్రి రేవంత్ ఈ సం దర్భంగా అన్నారు. . అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షులు నగరానికి చెం దిన వ్యక్తి కావడం మనకు ఎంతో గౌరవం అన్నారు. రాజకీయాలు, ఎన్నికల్లో పరస్పరం తలపడినా, అభివృద్ధి విషయంలో మాత్రం అందరితో కలిసి పని చేద్దామని ముఖ్యమంత్రి రేవంత్ పిలుపునిచ్చారు. మూసీ, ఈసా నదుల ప్రక్షాళన పనుల్లో స్థానిక ఎంఐఎం పార్టీ సహకారం తీసుకుంటున్నామని గుర్తుచేశారు. రాబోయే 10 సంవత్సరాలు ప్రజా ప్రభుత్వానికి అన్ని వర్గా లు అండగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ కో రారు. గతంలో హైదరాబాద్ ఎంపిగా అసదుద్దీన్ ఒకవైపు, మరో వైపు తాను ఎంపీగా ఉన్నామని, ఆయన పలుమార్లు కాంగ్రెస్‌ను విమర్శించినా సంతోషించేందన్నారు. ఎందుకంటే విమర్శలు చే సిది నా సోదరుడే అనుకునేవాడినని రేవంత్ అ న్నారు. పార్లమెంట్‌లో పేదల తరపున మాట్లాడే వారు తక్కువ అయ్యారని, జైపాల్‌రెడ్డి లాంటి నే తలు లేకపోవడం లోటేనన్నారు. ే ఎన్నికల సమయంలోనే అసద్ భాయ్‌తో కొట్లాట అని, మి గతా సమయం అంతా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు మేలు చేయడానికే పనిచేస్తామని అన్నా రు. మూసీ నదిలోకి హైదరాబాద్ నగరంలోని చె త్త అంతా వస్తోందని, దాన్నిప్రక్షాళన చేసేందుకు మజ్లిస్ పార్టీ సహకారం కూడా తీసుకుంటున్నామని అన్నారు. కార్పొరేట్ రంగంలో, వ్యాపారా ల్లో మన వాళ్లు అగ్రగామిగాఎదుగు తున్నారన్నా రు. పేదలకు డబుల్‌బెడ్రూం ఇళ్లనుఇవ్వను న్నామ ని చెప్పారు. చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రావు ప్రభుత్వాలను రెండు సార్లు ప్రజలు గె లిపించారు.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా రెండోసారిఅవకాశం వస్తుందని నమ్ముతున్నట్లు సిఎం ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపి అసదుద్దీన్, పాల్గొన్నారు.

## 2019కి ముందు..తర్వాత ?

సంగ్రామ యాత్ర ద్వారా పార్టీలో చేరికలు మరింతగా పెరిగాయని చెబుతారు. ఇలా పార్టీ మూడోసారి అధికారంలోకి వచ్చాక గతం ఒక తీపి జ్ఞాపకంగానే మిగిలిపోతుందనే టాక్ వినిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు పార్టీలో ప్రారంభమైన విభేదాలు? ఇప్పటికీ సమసిపోలేదని తాజా ఉదంతాలు రుజువు చేస్తున్నాయి. ఇతర పార్టీల నుంచి బీజేపీలోకి వచ్చిన నేతల్లో కొందరు తమకు సరైన గౌరవం దక్కడం లేదని నిత్యం అసంతృప్తితో రగిలిపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డికి తగిన ప్రొటోకాల్ ఇవ్వడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారుఇటీవల వరద ప్రాంతాల బాధితులను పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి సూచన మేరకు రెండు బృందాలను నియమించారు. ఇందులో ఒక బృందం కేంద్ర మంత్రి బండి సంజయ్ నేతృత్వంలో ఖమ్మంలో పర్యటించగా, మరొకటి ఎంపీ ఈటల రాజేందర్ నేతృత్వంలో మహబూబాబాద్ వెళ్లింది. అయితే ఈటెల బృందంలో బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డిని సభ్యుడిగా పెట్టడాన్ని ఆయన జీర్ణించుకోలేక పోతున్నారట. ఒక బృందాన్ని నియమిస్తే బీజేపీ ఎల్పీ నేతగా తాను నేతృత్వం వహించాలని లేదంటే తనను పూర్తిగా మినహాయించాలి కానీ సాధారణ బృంద సభ్యుడిగా ఎలా నియమిస్తారని పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు మహేశ్వర్‌రెడ్డి. తనను చిన్నచూపు చూస్తున్నారని భావించిన బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వరద ప్రాంతాల పర్యటనకు దూరంగా ఉన్నట్లు చెబుతున్నారు కొనసాగుతుండగానే బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఓ ప్రైవేటు హోటల్ లో అట్టహాసంగా చేపట్టారు కమలనాథులు. ఈ కార్యక్రమానికి కనీసం బీజేఎల్పీ నేతను ఆహ్వానించలేదన్న వార్త గుప్పు మంటోంది. మీడియాకు పంపించిన ఇన్విటేషన్ లో కేంద్ర మంత్రులు, ఎంపీల పేర్లు పెట్టినా బీజేఎల్పీ నేత పేరు పెట్టలేదట. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను పిలిచి ఎల్పీ లీడర్‌ను ఆహ్వానించకపోవడమేంటని మహేశ్వర్‌రెడ్డి అనుచరులు నొచ్చుకుంటున్నారని చెబుతున్నారు. ఇవి ఈ వారం రోజుల్లో జరిగిన సంఘటనలని.. గతంలో కూడా ఇలాంటి సంఘటలను చాలా ఉన్నాయని అంటున్నారు. ఎల్పీ నేతకి పార్టీ సమావేశాలలో వేదికపైకి ఆహ్వానించడం లేదని, పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా గది ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తమవుతోంది. చివరికి పార్టీ బ్యానర్లలో మహేశ్వర్‌రెడ్డి ఫొటో కూడా వేయడం లేదని ఆయన అనుచరులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదేనా బీజేపీ ఎల్పీ లీడర్‌కు ఇచ్చే మర్యాద? అంటూ మహేశ్వర్‌రెడ్డి కూడా ఆగ్రహంతో ఉన్నట్లు చెబుతున్నారు. అయితే మహేశ్వర్‌రెడ్డి బాధపై పార్టీలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. సిద్ధాంతాలు, పార్టీ విధానాలు తెలియకుండా బీజేపీలో చేరిన వారితోనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు. ముఖ్యమైన పదవులు ఇచ్చినా సంతృప్తి చెందడం లేదని, త్యాగాలు చేసి వారికి పదవులు కట్టబెడితే వారిలో సంతృప్తి ఉంటుందని.. పార్టీ లైన్ తెలియని వారే ఇలాంటి వాదనలు తెరపైకి తెస్తున్నారని మహేశ్వర్‌రెడ్డి ఆవేదనను కొట్టిపడేస్తున్నారు బీజేపీ సీనియర్ నేతలు. మొత్తానికి ఈ వ్యవహారం పరిశీలిస్తే బీజేపీలో పాత, కొత్త నేతల మధ్య సమన్వయం ఇప్పటికీ కుదరడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## గాంధీపై హత్యాయత్నం కేసు

మీడియాతో మాట్లాడాలని సూచించారు. లేదంటే తానే గాంధీ నివాసానికి వెల్లి ఇంటిపై గులాబీ జెండా ఎగరేస్తానని చెప్పారు. ఇలా మొదలైన వివాదం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. గాంధీ ఇంటికి బయల్దేరిన కౌశిక్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయితే ఇంతలో తన అనుచరులతో గాంధీ మాత్రం కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చారు. గాంధీ అనుచరులు కొందరు కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద విధ్వంసం సృష్టించారు. అటు కౌశిక్ రెడ్డి అనుచరులు కూడా కోడిగుడ్లు, టమోటాలతో ఎదురు దాడి చేశారు. ఇటు నుంచి రాళ్లు ఇతర వస్తువులతో గాంధీ అనుచరులు దాడి చేశారు. ఇలా గురువారం కౌశిక్ రెడ్డి ఇంటి వద్ద యుద్ధ వాతావరణం తలపించింది. పోలీసులు జోక్యం చేసుకొని గాంధీని అక్కడి నుంచి తీసుకెళ్లడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అయితే సాయంత్రానికి పోలీసు కమిషనరేట్ వద్ద మళ్లీ హడావుడి మొదలైంది. కౌశిక్ రెడ్డికి మద్దతు సీన్‌లోకి బీఆర్ఎస్ కీలక నేతలు హరీష్‌సహా ఇతరులు వచ్చారు. ఈ హైడ్రామా అర్ధరాత్రి వరకు కొనసాగింది. శుక్రవారం కూడా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ నేతలు గాంధీ ఇంట్లో సమావేశానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. కౌశిక్ రెడ్డిని కూడా మరోసారి హౌస్ అరెస్టు చేశారు. ఇలా రెండు రోజుల పాటు ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాలను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. గాంధీని విమర్శించే క్రమంలో కౌశిక్ రెడ్డి ఆంధ్ర వాళ్లు అంటూ తేసిన కామెంట్స్ తీవ్ర దుమారాన్ని రేపాయి. దీనిపై ప్రభుత్వం కూడా సీరియస్‌గా స్పందిస్తోంది. మరోవైపు కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ల గళాటా చేసిన గాంధీతోపాటు ఆయన బంధువులు, అనుచరులపై కేసులు పెట్టింది. కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లి విధ్వంసం చేసిన కేసులో అరికెపూడి గాంధీ, ఆయన సోదరుడు, కుమారుడితోపాటు కార్పొరేటర్లు, వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్‌పై పోలీసులు హత్యాయత్నం కేసు పెట్టారు. ఇప్పుడు ఇది తెలంగాణలో తీవ్రం సంచలనంగా మారుతోంది.

# జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదం చివరి శ్వాస తీసుకుంటోంది

జమ్ము: జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదం చివరి శ్వాస తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. జమ్ముకశ్మీర్ లాంటి అందమైన ప్రాంతాన్ని వారసత్వ రాజకీయాలు దెబ్బతీశాయని విమర్శించారు. అందుకే పరివారవాదుల రాజకీయాలను ఎదుర్కోవడానికి తమ ప్రభుత్వం కొత్త నాయకత్వాన్ని ప్రోత్సహించిందని తెలిపారు. జమ్ముకశ్మీర్‌లో అప్రకటిత కర్ఫ్యూలు ఉండవని, ఆ రోజులు ముగిశాయని చెప్పుకొచ్చారు. జమ్ముకశ్మీర్‌లోని దోడా జిల్లాలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రధాని మోదీ శనివారం ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారసత్వ రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జమ్ముకశ్మీర్ విదేశీ శక్తుల లక్ష్యంగా మారిందని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు. ఆ తర్వాత పరివారవాదులు ఈ ప్రాంతాన్ని వంచన చేయడం ప్రారంభించారని విమర్శించారు. గతంలో జమ్ముకశ్మీర్‌లో పరివారవాదులు తమ పిల్లలను ప్రాజెక్ట్ చేసి కొత్త నాయకత్వాన్ని ఎదగనివ్వలేదని ఆరోపించారు. అందుకే తాము కేంద్రంలో 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే యువ నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. "త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు జమ్ముకశ్మీర్ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. మీరు విశ్వసించిన రాజకీయ పార్టీలు మీ పిల్లల భవిష్యత్తును పట్టించుకోలేదు. వారు వారి వారసుల భవిష్యత్తుపైనే దృష్టి పెట్టాయి. జమ్ముకశ్మీర్ యువత ఉగ్రవాదంతో బాధపడింది. ఈ వారసత్వ పార్టీలు మిమ్మల్ని తప్పుదోవ పట్టించి, వేడుక చూశాయి. జమ్ముకశ్మీర్ ప్రస్తుతం రాళ్లదాడులు లేవు. గతంలో ఉగ్రమూకలు విసిరిన రాళ్లు కొత్త జమ్ముకశ్మీర్‌ను సృష్టించడానికి ఉపయోగించాం." అని నరేంద్ర మోదీ వెల్లడించారు. "దాదాపు 2000 సంవత్సరం నుంచి జమ్ముకశ్మీర్ లో పంచాయతీ ఎన్నికలు జరగలేదు. అని ప్రధాని మోదీ ఎన్నికల ర్యాలీలో వ్యాఖ్యానించారు.

## వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

ధర్మారం:దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ పంపు సెట్ల కు సోలార్‌తో పాటు, ప్రతి ఇంటికీ ప్రభుత్వమే సో లార్ ప్యానల్ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగనున్నామని ఉప ముఖ్యమం త్రి మల్లుభట్టి విక్రమార్క వెల్లడించారు. పెద్దపల్లి జి ల్లా, ధర్మారం మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శనివారం వచ్చిన భట్టి నంది మేడారంతోపాటు కటికనపల్లిలో నూతనం గా ఏర్పాటు చేయనున్న రెండు సబ్ స్టేషన్‌లకు భూమి పూజ చేశారు. అనంతరం ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ధర్మారం, గొల్లపల్లి, వెల్గటూరు, వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన రైతులు, ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ సరికొత్త ప్రయోగం ద్వారా తెలంగాణ యావత్ దేశానికి ఆదర్శంగా నిలవబోతుందని అ న్నారు. రాష్ట్రంలోని 30 గ్రామాలు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ప్రభుత్వ ఖర్చుతో వ్యవసాయ పంపుసెట్లకు సోలార్ అమర్చి, వాటి ద్వారా వ చ్చిన ప్రయోజనాలను భవిష్యత్‌లో రాష్ట్ర వ్యాప్తం గా అమలు చేస్తామని ప్రకటించారు. విద్యుత్ ఆదాతో పాటు రైతులకు సోలార్ ద్వారా మిగిలిన విద్యుత్‌ను ఆదాయంగా మలుచుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తున్నదని తెలిపారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. వ్యవసాయ పంపుసెట్లతోపాటు ప్రతి ఇంటికీ సోలార్ ప్యానల్ ఇచ్చేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నామని, దీని ద్వారా విద్యుత్ వాడుకోగా మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌ద్వారా అనుసంధా నం చేసి కొనుగోలు చేయడం ద్వారా ఆ ఇంటికే తి రిగి డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. ఈ రెండు ప థకాలకు అయ్యే తరువాయి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ మోడల్ పవర్ సిస్టం అమలులోకి తెచ్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ధర్మారం వేదికగా ప్రకటిస్తున్నట్లు చెప్పారు. సుమారు 50 ఏళ్ల క్రితం రామగుండంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్లాంట్ మూతపడటం, దాని స్థానంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో రూ.10 వేల కోట్ల వ్యయంతో 8 వందల కోట్ల మెగావాట్ల విద్యుత్ ప్లాంట్‌కు త్వరలోనే భూమి పూజ చేయనున్నట్లు చెప్పారు. వ్యవసాయ, విద్యుత్ రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు.

# గణేష్ నిమజ్జన శోభ యాత్ర ప్రశాంత వాతావరణములో నిర్వహించుకోవాలి

**నిఘా నీడలో శోభాయాత్ర నిరంతర పర్యవేక్షణ**

**950 మంది సిబ్బందితో శోభాయాత్రకు పటిష్ఠ బందోబస్తు**

**జిల్లా వ్యాప్తంగా 4831 విగ్రహాల ఏర్పాటు**

**శోభ యాత్ర సందర్భంగా పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ డైవర్షన్**

**నిమజ్జన ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల ఏర్పాట్లు**

**జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్**



**అక్షరవిజేత,నల్లగొండ ప్రతినిధి** :జిల్లాలో సోమవారం నిర్వహించే గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీస్ శాఖ అన్ని రకాల ముందస్తు ఏర్పాటు చర్యలు తీసుకుంది అని జిల్లా యస్.పి తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులతో పాటు వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ సీసీటివి కెమెరాలతో పాటు ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, జిల్లా పోలీసు కార్యాలయానికి అనుసంధానం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి అధికారులు నిరంతరం పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని గణేష్ విగ్రహాలు, మండపాలకు జియో ట్యాగింగ్ చేసిన పోలీసులు తమకు కేటాయించిన నంబర్లతో శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. నల్లగొండ పట్టణ కేంద్రంలోని 9 అడుగుల లోపు విగ్రహాలు నల్లగొండ పట్టణంలోని వల్లభ రావు చెరువు వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగింది. 9 అడుగుల పై బడిన విగ్రహాలు 14వ మైలురాయి వద్ద నిమజ్జనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ నిఘా పెట్టామని తెలిపారు.

సిసిటివి కెమెరాల పర్యవేక్షణ లో శోభ యాత్ర

జిల్లాలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులు, నల్గొండ పట్టణంతో పాటు మిర్యాలగూడ మరియు దేవరకొండ వంటి ప్రధాన పట్టణాలలో గణేష్ నిమజ్జన శోభయాత్రను 24/7 జిల్లా పోలీసు కార్యాలయం కమాండ్ కంట్రోల్ పర్యవేక్షిస్తుంది. జిల్లావ్యాప్తంగా పోలీస్ శాఖ తరపున నేను సైతం, కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా మా ప్రాజెక్టు కింద ఏర్పాటు చేసిన సుమారు 1660 సీసీటీవీ కెమెరాలను ఆయా పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేశామని అన్నారు.

నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్లు పూర్తి

జిల్లాలోని ప్రధాన నిమజ్జన ప్రాంతాలైన నల్గొండ పట్టణంలోని వల్లభరావు చెర్వు, మూసి రివర్,14 వ మైలు రాయి, మిర్యాలగూడ వాడపల్లి, నాగార్జునసాగర్,దయ్యాలగండి, అడవిదేవులపల్లి,దేవరకొండ కొండబీమనపల్లి,డిండి వద్ద పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు ఫ్లడ్ లైట్లు,క్రేన్లు, ఏర్పాటు చేశామని,నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉన్నారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లాలో ఏ ప్రాంతానికి వెళ్లినా ఐదు నుంచి పది నిమిషాల వ్యవధిలో పెట్రో వాహనాలు, బ్లూకోట్స్, సంబంధిత పోలీసు అధికారులు అప్రమత్తమయ్యేలా ఆన్‌లైన్ విధానంలో భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్

తేది 16 సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజలు, వాహనదారులకు శోభ యాత్ర సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శోభ యాత్ర నిర్వహించే మార్గం గుండా ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయడం జరిగింది. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు శోభ యాత్రకు నిర్దేశించిన మార్గం గుండా వెళ్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసు వారికి సహకరించాలి.

16 వ తేదీ సోమవారం రోజున పట్టణ కేంద్రంలోకి వచ్చే ప్రజల కు విజ్ఞప్తి చేశారు.

జె ఎం గౌడ్ క్రాస్ రోడ్డు హాలియ నుండి దేవరకొండ వచ్చే వాహనదారులు హైద్రాబాద్ కు ఈద్గా వయ మునుగోడు బై పాస్ మీదిగా మళ్ళించనైనది. హైద్రాబాద్ నుంచి మిర్యాలగూడ వెళ్లే వాహనాలు నార్కట్పల్లి నకేరేకల్ వయా తిప్పర్తి మీదిగా మిర్యాలగూడ మళ్లించనైనది. మిర్యాలగూడ నుంచి హైద్రాబాద్ వెళ్లే వాహనాలు తిప్పర్తి, నకేరేకల్,నార్కట్ పల్లి మీదిగా హైద్రాబాద్ వైపు మళ్లించనైనది.

నిమజ్జన భద్రత కోసం 950 మంది సిబ్బంది

గణేష్ నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా జిల్లా పోలీసు శాఖ బారీ భద్రతను ఏర్పాటు చేసింది. జిల్లాలో ఒక ఎస్పీ, ఇద్దరు ఏ ఎస్పీ , ఆరుగురు డీఎస్పీలు, 28 మంది సీఐలు, 70 మంది ఎస్సైలు, 620 మందికి పైగా ఏఎస్ఐలు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, ఏఆర్ సిబ్బంది మరియు 250 మంది ట్రైనీ కానిస్టేబుళ్లు బందోబస్తు విధులు నిర్వహించనున్నారు.

శోభయాత్ర లో పాల్గొనే భక్తులు పాటించ వలసిన నిబంధనలు

1.శోభయాత్ర జరిగే ప్రాంతాలలో యాత్ర జరిగేటప్పుడు ట్రాఫిక్ డైవెర్షన్ ఉంటాయి.కాబట్టి ప్రజలు దానికి అనుకూలంగా సిద్ధం కావాలి. గణపతి విగ్రహాల్ని తీసికొని వెళ్ళే వాహనాలను చెకప్ చేయించుకోవాలి. 3 ) మద్యం త్రాగి వాహనాలను నడుపరాదు . మద్యం త్రాగి వాహనాలు నడిపే వారిపై ఆల్కామీటర్ పరీక్షలు జరుపబడును, మద్యం త్రాగివున్నట్లుయితే వారిపై చర్యలు తీసికొనబడును. 4 ) డి.జేలకు ఎట్టి పరిస్థితిలో అనుమతి లేదు, 5) టపాకాయలు కాల్చరాదు, 6) మహిళలు, విలువైన వస్తువులు ధరించకుండా ఉంటే మేలు, 7) ఊరేగింపులో చిన్న పిల్లలు తప్పిపోయే అవకాశం ఉంటుంది . కాబట్టి తగు జాగ్రత్తలు తీసికోవాలి. 8)నిమజ్జనం జరిగే ప్రాంతంలో చెరువుల, కాలవల వద్ద చిన్న పిల్లలు అనుమతించబడరు. 9) ప్రజలు పోలీసులకు సహకరించి శోభాయాత్ర విజయవంతంగా పూర్తి అయేటట్లు చూడాలి.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

జిల్లాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నాం. ఇందుకోసం పోలీసు శాఖ ప్రత్యేకంగా నిర్వాహకులకు ఇప్పటికే పలు సూచనలు తెలపడం జరిగింది. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# 23వ కాటికాపర సంఘం ఆవిర్భావ దినోత్సవం




**అక్షర విజేత మహేశ్వరం** తెలంగాణ రాష్ట్ర కాటికాపరుల స్మశాన వాటికల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కందుకూరు మండలం కమిటీ స్మశాన వాటికల సంఘం ఏర్పడి 23 సంవత్సరాలు సందర్భంగా కందుకూరు మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు రాష్ట్ర కమిటీ నాయకులు బ్యాగరి సత్తయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి మల్లేష్, సంఘం నాయకులు మాట్లాడుతూ కాటికాపర్లకు ప్రభుత్వం నుంచి ప్రతి ఒక్కరికి పదిలక్షల ఇన్సూరెన్స్ రూపాయలు నెలకు 25 వేల బృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు కాటికాపరివారు చనిపోతే దహన సంస్కారాలకు స్థానిక ఎమ్మార్వో ద్వారా 25000 ఇవ్వాలి కాటి కాపరుల వారిని నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి నెలకు 25 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గుడిలో పూజలు చేస్తున్న పూజారికి సైతం జీతాలు ఇస్తున్నారు కానీ తరతరాలుగా చేస్తున్న ఈ వృత్తి చేస్తున్న కాటికాపరులకు మాత్రం ఎలాంటి పథకాలు జీతాలు కానీ ఇవ్వడం లేదు వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీతం ఇవ్వాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బ్యాగరి కుమార్, మండల కమిటీ సభ్యులు బ్యాగరి లక్ష్మయ్య, బ్యాగరి నరసింహ, బ్యాగరీ మహేష్, బ్యాగరి చెన్నయ్య, బ్యాగరి ప్రశాంత్, బ్యాగరి దానయ్య, ఆర్ అంజయ్య, బ్యాగరి తిరగమల్ల, నరసింహ, పాల్గొన్నారు.

# మార్కండేయ గణేష్ వద్ద అన్నదానం



**అక్షరవిజేత,పాపన్నపేట**మండల కేంద్రమైన పాపన్నపేటలోని మార్కండేయ గణేష్ ఉత్సవ మండలి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం పాపన్నపేట కు చెందిన కల్లేటి శ్రీనివాస్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు వల్లందేశీ శ్రీనివాస్, నాయకులు కొడపాక శివశంకర్, టైలర్ కిష్టయ్య, నగేష్, కొడపాక ఉమామహేశ్వరరావు, పల్లె లక్ష్మణ్, మధునాల అరవింద్, పల్లె ప్రసాద్, బీకొండ సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# 10 సంవత్సరాలనుండి మట్టి గణపతినే పూజిస్తున్న

**భవానిలింగం స్వామి భక్తి అమోగం**

**ఘనంగా సన్మానించిన సంస్థ అధ్యక్షులు**

**రామకోటి రామరాజు**



**అక్షర విజేత గజ్వేల్**:గజ్వేల్ మండలం అహ్మదిపూర్ గ్రామంలో గత 10 సంవత్సరాల నుండి మట్టి గణపతిణే ప్రతిష్టించి పూజిస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్న భవానిలింగం స్వామిని శనివారం నాడు ఘనంగా సన్మానించారు. శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి. రామరాజు.

ఈ సందర్బంగా మాట్లాడుతూ మట్టి వినాయకులే శ్రేష్టమని గత 10 సంవత్సరాలనుండి ప్రతిష్టించడం అయన భక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి భార్గవశర్మ పాల్గొన్నారు.

# పాపన్నపేటలో వైభవంగా గణపతి హోమం

**అక్షరవిజేత,పాపన్నపేట**గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం పాపన్నపేట లోని నవయువ సేవా సంఘం గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు.అర్చకులు దిగంబర శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య గణపతి హోమం నిర్వహించారు.తదుపరి అన్నప్రసాద కార్యక్రమం చేపట్టారు.కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీనివాస్, నిటలాక్షప్ప, శ్రీకాంత్ అప్ప, భారాస నాయకులు బాలాగౌడ్, గురుమూర్తి గౌడ్, నిర్వాహకులు సురేందర్ సింగ్, వికాస్, సాయి ప్రశాంత్, ఆంజనేయులు, నితిన్ గౌడ్, విక్రం రాజు, సహదేవ్, రాజేష్, శివాజీ, తదితరులున్నారు.



అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# కొండగట్టు అంజన్నకు అగ్గిపెట్టే లో ఇమిడే పట్టు శాలువా

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని




శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామికి శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన చేనేతకారుడు నల్ల విజయ్ కుమార్ స్వయంగా నేసిన అగ్గిపెట్టేలో ఇమిడే పట్టు శాలువాను స్వామి వారికి బహుకరించేందుకు ఆలయ పర్యవేక్షకడు గుండి హరిహారానాథ్ కు అందజేశారు.అర్చకులు నల్ల విజయ్ కుమార్ కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ప్రసాదాన్ని అందజేసే ఆశీర్వదించారు.

# కొనసాగుతున్న సాయుధ పోరాట వారోత్సవాలు...



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 76వ వారోత్సవాలు రెండో రోజు ప్రారంభమైంది. శనివారం రోజు తెలుగుపల్లిలో మొదలై సాయంత్రం పడమటి పల్లిలో ముగుస్తుందని సీపీఐ సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి అన్నారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కాగజ్ నగర్ నూతన డీఎస్పీగా రామానుజన్ బాధ్యతలు స్వీకరణ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ డీఎస్పీగా రామానుజన్ శనివారం తన బాధ్యతలను స్వీకరించారు. గత మూడు సంవత్సరాలుగాపట్టణ డీఎస్పీగా విధులు నిర్వహించిన ఏ.కారుణాకర్ ఆసిఫాబాద్ కు బదిలీ అయ్యారు. వీరి స్థానంలో హైదరాబాద్ లో విధులు నిర్వహిస్తున్న రామానుజన్ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పట్టణ ప్రజలు శాంతిభద్రల పరిరక్షణకు పోలీసులకు సహకరించ వలసిందిగా కోరారు.

# చేబర్తి గ్రామ లో బి సి పోచమ్మ ఆలయం వద్ద అన్నదాన ం

**అన్నదాన దాత- మాజీ వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రామదాసు గౌడ్**

**అక్షర విజేత గజ్వేల్:**మర్కూక్ మండలం చేబర్తి గ్రామంలో నవరాత్రి ఉత్సవాలలో వినాయక యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో బి సి పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన గణపతి మండపంలో శనివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. మాజీ వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురి రాందాస్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మర్కూక్ మండల ఎస్ ఐ దామోదర్, తాజా మాజీ జడ్పిటిసి ఏంబరి మంగమ్మ, రామచంద్రం, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి,పాల్గొడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి నాకు అవకాశం రావడం దైవ కృప అని గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వినాయక చిట్టి సభ్యులు, వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామస్థులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పొలిటికల్ సైన్స్ లో డాక్టరేట్ పొందిన కేతావత్ రవీందర్ నాయక్ ఘన సన్మానం...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నేరేడుగోమ్ము మండలం,పెద్ద మునిగల్ గ్రామానికి చెందిన కేతావత్ రవీందర్ నాయక్ కాకతీయ యూనివర్సిటీ నుండి పొలిటికల్ సైన్స్ విభాగంలో డాక్టరేట్ పొందినందుకు బీసీ సంక్షేమ సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదు అని మొక్కవోని ధైర్యంతో బీదకుటుంబంలో జన్మించిన వ్యక్తి రవీంద్ర నాయక్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా తెలంగాణ రాష్ట్ర సాధన నే లక్ష్యంగా పనిచేసి ఉన్నత స్థాయిలో డాక్టర్ పట్టా పొంది పేద ప్రజలకు, సమాజానికి,సంఘానికి,సమాజ శ్రేయస్సుకు తోడ్పడుతూ అన్ని వర్గాలకు సేవ చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి



సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి,కూరెళ్ళ కృష్ణ చారి,గౌరోజు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలి...

**గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో డిజెలకు అనుమతి లేదు..**

**-జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్..**

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** అసిఫాబాద్ జిల్లాలో గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను సజావుగా జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపీఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు

ఊరేగింపు వాహనాలు విగ్రహాల ఎత్తుకు తగ్గట్టుగా నిర్దేశిత మార్గాలలో వెళ్లాలని సూచించారు ఊరేగింపు మార్గాలలో రద్దీని తగ్గించి ఊరేగింపులు సజావుగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు నిమజ్జనం కోసం విగ్రహాన్ని తీసుకెళ్లే వాహనంపై లౌడ్ స్పీకర్ను మర్చకూడదు సుప్రీంకోర్టు ఆదేశాల అనుసారం ఊరేగింపులో ఎటువంటి డీజే లకు అనుమతి లేదని కావున ఎవరు కూడా డీజెలను వినియోగించకూడదని వినియోగించినట్లయితే వాటిని సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారువిగ్రహాన్ని తీసుకువెళ్లే వాహనంలో మద్యం లేదా మరేదైనా మత్తు మందులు తాగిన వ్యక్తులను అనుమతించరులి రహదారిపై వెళ్లేటప్పుడు వాహనం ట్రాఫిక్ను ప్రభావితం చేయకూడదు విగ్రహాన్ని తీసుకువెళ్లే వాహనం ఏదైనా ప్రార్థనా స్థలం దగ్గర లేదా ఇతర వాహనాలకు లేదా ట్రాఫిక్కు అంతరాయం కలిగించే రహదారిపై ఆగకూడదు ఊరేగింపులో ఎవరూ కర్రలు కత్తులు మారణాయుధాలు మండే పదార్థాలు లేదా ఇతర ఆయుధాలను తీసుకెళ్లకూడదు ఊరేగింపు సమయంలో బాణసంచా కాల్చరాదు

జెండాలు లేదా అలంకరణల కోసం ఉపయోగించే కర్రలు 2



అడుగుల పొడవు మించకూడదు వెర్మిలియన్ కుంకుమ లేదా గులాల్ బాటసారులపై వేయవద్దు ఊరేగింపులో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు రెచ్చగొట్టే ప్రసంగాలు నినాదాలు లేదా రెచ్చగొట్టే సంకేతాలు లేదా బ్యానర్లు ఉపయోగించరాదు ఏ వర్గం ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా ఇతర రెచ్చగొట్టే చర్యలు లేవనెత్త కూడదు లేదా ప్రదర్శించకూడదు

విగ్రహాలను నిమజ్జనం చేసే చెరువుల వద్ద ఏర్పాటుచేసిన క్రేన్ ద్వారానే విగ్రహాన్ని చెరువులో వేయాలని ఎవరు కూడా అత్యుత్సాహంతో చెరువులోకి దిగకూడదని నిమజ్జనం వద్ద ఏర్పాటుచేసిన అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని తెలియజేశారునిర్దేశించిన సమయానికి విగ్రహాన్ని ఊరేగింపు కోసం కదిలించాలని దానికి ప్రజలందరూ సహకరించాలని అన్నారుపోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు ఇచ్చే సూచనలు పాటించాలని ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే డయల్ 100 కాల్ చేయవచ్చని తెలియజేశారు గణేష్ విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని ఎవరైనా ఉల్లంఘించినట్లయితే వారిపైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు

# వసతి గృహాం తనిఖీ

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శనివారం మోర్తాడ్ తాసిల్దార్ ఎన్.సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో గల గదులను, స్టోర్ గదిని, తాగునీటి వసతులను, మూత్రశాలల, మరుగుదొడ్ల, డ్రైనేజీలను పరిశీలించి, సౌకర్యాలపై వసంతి గృహ వార్డెన్ సాయికుమార్ ను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలను విద్యార్థులను అడిగి



తెలుసుకుని, విద్యార్థులకు అవసరమయ్యే పలు సౌకర్యాలపై నివేదికను రూపొందించి జిల్లా కలెక్టర్ కు పంపించడం జరుగుతుందని తెలిపారు. తాసిల్దార్ వెంట ఆర్ఐ బి.రంజిత్ కుమార్, తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా కృష్ణవేణి విద్యాలయంలో వినాయక నిమజ్జనోత్సవం

**దేవతామర్తుల రూపంలో విద్యార్థులు**

**వినాయక శోభాయాత్రలో మాదకద్రవ్యాల**

**వ్యతిరేకంగా ప్లకార్డ్స్ ప్రదర్శన**

**శివుని వేషధారణలో చెన్నోజు అన్విక్**




**అక్షరవిజేత, నల్లగొండ ప్రతినిధి:** నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల పట్టణంలో కృష్ణవేణి పాఠశాల లో ఏర్పాటు చేసిన గణేష్ శోభయాత్ర శనివారం నాడు చిట్యాల పురవీధులలో చిన్నారుల ఆటపాటలతో సన్నాయి మేళాలతో ఘనంగా నిర్వహించడం జరిగింది ముఖ్యంగా చిన్నారులు వివిధ దేవతామూర్తుల వేషధారణలో శివుని గా చెన్నోజు అన్విక్,విష్ణుమూర్తి గా గుండ్లపల్లి విగ్నేష్,శ్రీకృష్ణునిగా జాల విరాట్ అభినవ్,యమధర్మరాజుగా మూడ సాయి గణేష్, ఆంజనేయస్వామిగా అభిరామ్, వినాయకునిగా రణ్వీర్,పార్వతీ దేవి గా కొమిడాల సమీక్ష,చిత్రగుప్తునిగా గణేష్, విద్యార్థిని విద్యార్థులు అలరించారు. వినాయక నిమజ్జన శోభాయాత్రలో విద్యార్థులు మత్తుమందు మాదకద్రవ్యాల గురించి ప్రజల్లో అవగాహన కోసం ప్లకార్డులు ప్రదర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్సై నకిరేకంటి ధర్మ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శోభయాత్రలో ఆటపాటలతోపాటు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించడానికి ప్లకార్ట్స్ ప్రదర్శించడము మంచి ఉద్దేశమని అన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ కన్నబోయిన శ్రీధర్ మాట్లాడుతూ గణేష్ శోభయాత్ర లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు ముఖ్యంగా ఈరోజు సమాజంలో పట్టిపీడిస్తున్న మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి గణేష్ నిమజ్జనం ర్యాలీలో భాగంగా విద్యార్థి విద్యార్థులు ప్లకార్సులు ప్రదర్శించడం జరిగింది. రాబోయే రోజుల్లో డ్రగ్స్ పై అనేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన గ్రామానికి చెందిన బట్టు సంజీవ్ ఇటీవలే గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను, బాల్కొండ కేంద్రంలో గల అంజా గౌడ్ భార్య లలిత ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబాలకు మనోదర్యాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కల్పించారు. బాల్కొండ మండలంలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన గుండేటి శ్రీనివాస్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన నవీన్ అనే వ్యక్తి ఇటీవల ప్రమాదంలో కాలుకు గాయం కావడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మండలంలోని వన్నెల్-బి గ్రామానికి చెందిన విట్టల్ అన్న అనంతుల పోసెట్టి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన హనుమంతు వాళ్ళ అమ్మ మల్లు బాయి అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేశారు. ఆయన వెంట బాల్కొండ మండల, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభయ యాప్ పై అవగాహన కల్పించిన కొమురవెల్లి ఎస్ఐ రాజు




**అక్షర విజేత, కొమురవెల్లి:** కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటో డ్రైవర్లకు, క్యాబ్ డ్రైవర్లకు మహిళల రక్షణ కోసం గవర్నమెంట్ తీసుకువచ్చిన అభయ యాప్ గురించి కొమరవెల్లి ఎస్ఐ రాజు గౌడ్ అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు 300 రూపాయలు చెల్లిస్తే యాప్ స్టిక్కర్, డ్రైవర్ కు లక్ష ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం జరుగుతుంది. అని ఇందులో డ్రైవర్ పూర్తి వివరాలు ఫోన్ నెంబరు ఆటో నెంబరు వివరాలు నమోదు చేసి ఉంటాయి. ఈ వివరాలు ఉన్న స్టిక్కర్ను ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు కనిపించే విధంగా అతికిస్తారు. వీటిని జిపిఎస్ సిస్టం ద్వారా పోలీస్ కంట్రోల్ లోని కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేస్తారు ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలకు రక్షణగా ఈ యాప్ పనిచేస్తుంది అని ఎస్ఐ సూచించడం జరిగింది. డ్రైవర్ పై ఏదైనా అనుమానం ఉంటే అభయ యాప్ ని మన ఫోన్లో స్కాన్ చేస్తే వాటి వివరాలు పోలీసులకు చేరుతాయని వెంటనే పోలీసులు అప్రమత్తమై ఘటనా స్థలానికి చేరుకొని మహిళలను రక్షిస్తారని ఎస్సై తెలపడం జరిగింది.

# బుద్ధ వందన సుత్త సంగ్రహం

**అక్షర విజేత, ఆర్మూర్ :** బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బిఎస్ఐ) తెలంగాణ స్టేట్ సెక్రటరీ తోకల సంజీవ్-వాణిల ఆధ్వర్యంలో హైదరాబాద్ రాంనాథ్ నగర్ లోని పుణమి వాణి గృహంలో "బుద్ధ వందన సుత్త సంగ్రహం" కార్యక్రమం ఘనంగా జరిపారు. ఇందులో ముంబై నుంచి ప్రత్యేకంగా ఉపాసకులు మూల్ నివాసి మాలజీ నిజమాబాద్ జిల్లా నుంచి జర్నలిస్ట్ అంగుళి మాలజీ హాజరైనారు. ఆరంభంలో గౌతమ బుద్ధుడి ప్రతిమకు పూల మాలలు కాళ్ళవద్ద సమర్పించారు. త్రిసర్ణం, పంచశీల, బుద్ధ వందనం పూజ, సంఘం వందనం, పంచాంగ ప్రమాణం బిఎస్ఐ రాష్ట్ర ప్రచారకులు తోకల సంజీవ రెడ్డి సతీమణి తోకల వాణి అతిథులచే సామూహికంగా నిర్వహించారు. తదుపరి వాటి విశిష్టతను సవిస్తరంగా వివరించారు. సామాన్య ప్రజలకి పుట్టక నుంచి మరణం వరకు అదేవిధంగా ఉదయం నుంచి రాత్రి వరకు బౌద్ధ ఆచారాల్ని సాంప్రదాయాన్ని ఆకళింపు చేసుకోడానికి ఇటీవల "బౌద్ధ వందన సూత్త సంగ్రహం" నిత్య పారాయణ సూత్తలు" అనే పుస్తకాలన్ని రూపొందించారని, వీటిని తమ బౌద్ధ కుటుంబాలు తప్పకుండా పాటించాలని భవిష్యత్తులో అందరు పాటించడానికి రూపకల్పన చేయనున్నామని సంజీవ్ తెలిపారు. అనంతరం "బుద్ధభూమి" మాస పత్రిక సెప్టెంబర్ సంచికను విచ్చేసిన ఆతిథులకి స్వఖుషితో భేటీ ఇచ్చారు.



# ఎస్పీఎం గ్రౌండ్ ఎదుట లోపల పట్టణవాసుల ఆందోళన

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి**కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్పిఎం గ్రౌండ్ ఎదుట లోపల శనివారం వాకర్స్



అసోసియేషన్, యువకులఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. తమను వాకింగ్ చేసుకోనీయకుండా గ్రౌండ్ లో ఎగ్జిబీషన్ ఏర్పాటు చేయడం పై పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రానున్న దసరా ఉత్సవాలు, బతుకమ్మ పండుగ ఎస్పీఎం గ్రౌండ్లో జరుగకుండా ఎస్పీఎం యాజమాన్యం కుట్రపన్నుతుందని ఆరోపించారు. వెంటనే ఎగ్జిబీషన్ ను వేరే చోటకు తరలించాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్



**అక్షర విజేత, నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ రేఖ ఆధ్వర్యంలో పోషణ్ మాసం, పోషణ పక్షంలో భాగంగా నందిపేట్ సెక్టార్ అంగన్వాడీ కేంద్రం నెం.2,3 లో శనివారం పోషక విలువలు గాల ఆహారపదార్థాల గురించి గర్భిణీలకి, బాలింతలకి, పిల్లల తల్లులకి తెలియచేయడం జరిగింది. గర్భిణీలకి శ్రీమంతలు, పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఏయం (తీవ్రలోపపోషణ) ఉన్నటువంటి పిల్లలకు ఎత్తు, బరువులు తీయడం జరిగింది. ప్రీ స్కూల్, కరీకులం, గురించి ఎల్.కే.జి, యూకేజి, సెలబస్ గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కేశవమ్మ, సంగీత, మమత, పద్మ, ఏన్ఎం, అంగన్వాడీ ఆయాలు, పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దొనకల్ గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన కమ్మర్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మోర్తాడ్ మండలంలోని దొనకల్ గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలకు, గర్భవతులకు, బాలింతలకు, రక్త పరీక్షలు నిర్వహించి, అనీమియా వ్యాధి రాకుండా, పోషక ఆహారం తీసుకోవాలని, వైద్యులు అందించే మందులు వాడాలని, దీంతో రక్తహీనత రాకుండ జాగ్రత్తలు తీసుకోవాలని, పలు విషయాలను వివరించడం జరిగింది. వారికి చిన్న పిల్లలకి ఇచ్చేటువంటి టీకాలు, పోషకాహారం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక హెల్త్ సూపర్వైజర్ ఆకుల మారుతి ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల, ఎం.ఎల్.హెచ్.పి, ఏఎన్ఎంలు, అలేఖ్య, అనిత, ఆశాలు కిషోర్ బాలికలు, గర్భిణీ స్త్రీలు బాలింతలు, అంగన్వాడీ టీచర్లు, అంగడి ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత

# పసుపు బోర్డు ఏర్పాటుకై కృషి చేసిన ముత్యాల మనోహర్ రెడ్డి



**అక్షర విజేత, ఆర్మూర్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముత్యాల మనోహర్ రెడ్డి శనివారం పరమపదించారు. బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు చిన్న నాన్న అయినా ముత్యాల మనోహర్ రెడ్డి నిరంతరం రైతుల సంక్షేమానికై, నిస్వార్థంగా రైతు సమస్యలపై నిరంతరం ఉద్యమాలు కొనసాగించిన ఉద్యమ నాయకుడిగా నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పలుకు జిల్లాల ప్రాంతాల రైతుల గుండెల్లో నిలిచిన ఏకైక ఉద్యమ నాయకుడు ముత్యాల మనోహర్ రెడ్డి అని రైతులు కొనియాడారు. ముత్యాల మనోహర్ రెడ్డి ఎర్ర జొన్న బకాయిలపై తీవ్ర ఉద్యమాన్ని కొనసాగించి రైతులకు న్యాయం జరిగేలా తన వంతు పాత్ర పోషించిన ఉద్యమ నాయకుడుగా పేరుగాంచారు. దశాబ్ద కాలం పాటు పలు జిల్లాల్లో, పలు గ్రామాల్లో పర్యటిస్తూ రైతులను ఏకం చేస్తూ పసుపు బోర్డు ఏర్పాటుకై తీవ్ర ఉద్యమాలను కొనసాగించారు. పార్టీల అతీతంగా, రాజకీయ లకతీతంగా, రైతు సమస్యలపై పోరాటాలు, ఉద్యమాలు కొనసాగిస్తూనే రైతుల సంక్షేమం కోసం కృషిచేసిన ఉద్యమ నాయకుడిగా రైతుల్లో పేరు ప్రఖ్యాతులు పొందారు. పుసుపు బోర్డు ఏర్పాటు చేసేంతవరకు చెప్పులు ధరించేది లేదని, తిరుపతి వరకు చెప్పులు ధరించకుండానే పాదయాత్ర సైతం కొనసాగించారు. ప్రధాన మంత్రి పసపు బోర్డు ప్రకటించిన తరువాతనే పసుపు బోర్డ్ ఉద్యమ నాయకుడు, రైతుల ఉద్యమ నాయకులు మనోహార్ రెడ్డి పాదరక్షలు ధరించడం జరిగింది. ఏది ఏమైనా ప్రతి రైతు పండించే పంటల సమస్యలపై ఉద్యమించి రైతులపక్షాన రైతుల సంక్షేమానికి ఉద్యమాలు పోరాటాలు చేసిన ఏకైక ఉద్యమకారుడు ముత్యాల మనోహర్ రెడ్డి అని పలువురు రైతులు కొనియాడారు. పసుపు రైతుల ఉద్యమ నాయకుడు ముత్యాల మనోహర్ రెడ్డి మృతి రైతులకు తీరని లోటని పలువురు ఆయా జిల్లాల, ఆర్మూర్ డివిజన్, బాల్కొండ నియోజకవర్గం రైతు ఉద్యమ నాయకులు కన్నీటి వీడ్కోలుతో పేర్కొంటున్నారు. ఆదివారం రోజు ఆర్మూర్లో ముత్యాల మనోహర్ రెడ్డి అంత్యక్రియలు జరగనున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ఆయన అంత్యక్రియలకు రైతులు అధిక సంఖ్యలో అంతిమయాత్రకు తరలి వెళ్ళనున్నట్లు సమాచారం.

# తప్పిపోయిన బాలుడు దారుణ హత్య




**అక్షర విజేత, ఆర్మూర్ :** బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన కచ్చు రాకేష్ అనే బాలుడు గత నాలుగు రోజుల నుండి అదృష్టమైన బాలుడు, మండల కేంద్రంలో దారుణ హత్యకు గురైన సంఘటన కలకలం రేపింది. గత నాలుగు రోజుల క్రితం చిట్టాపూర్ గ్రామంలో వినాయకుని తిలకించేందుకు వెళ్లగా, ఇంటికి తిరిగి రాకపోవడంతో, తల్లిదండ్రులు గ్రామంలో, చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. అయినప్పటికీ బాలుడి ఆచూకీ లభించకపోవడంతో రెండు రోజుల క్రితం బాల్కొండ పోలీస్ స్టేషన్ లో కచ్చు రాకేష్ కనిపించడం లేదని రాకేష్ తల్లిదండ్రులు కచ్చు భాను, లస్మయ్యా పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ లో కేసు సైతం నమోదు కావడం జరిగింది. చిట్టాపూర్ లో మిస్ అయిన బాలుడు హత్య కలకలం రేపుతుంది. గత నాలుగు రోజుల క్రితం బాలుడు కథ విషాదాంతంగా మారింది. బాల్కొండ మండల కేంద్రంలో గల అతి పురాతనమైన ఖిల్లా వద్ద కచ్చు రాకేష్ (12) దారుణ హత్యకు గురయ్యాడు. నాలుగు రోజుల క్రితం అదృశ్యమైన బాలుడు మృతదేహం గుర్తించి శనివారం ఉదయం స్థానికులు స్థానిక బాల్కొండ పోలీసులకు సమాచారం అందించారు. దారుణ హత్యకు గురైన బాలుడు సంఘటన స్థలనికి సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై, నరేష్ విచ్చేసి పరిశీలించి, ఉన్నత అధికారులకు సమాచారాన్ని అందించారు. డాగ్ స్క్వాడ్ను రప్పించి, వివరాలు పరిశోధన ప్రారంభించారు. ఏది ఏమైనా అదృశ్యమైన బాలుడు దారుణ హత్యకు గురి కావడం పట్ల మండలంలో కలకలం రేపింది.

# డ్యూటీలో ఉన్న పోలీసుల తో దురుసుగా ప్రవర్తిస్తూ విధులకు ఆటంకం కల్పించిన వ్యక్తిపై కేసు నమోదు

**అక్షరవిజేత,చొప్పదండి:** చొప్పదండి మండలంలోనీ గుమ్లాపూర్ గ్రామం చెందిన కోలపురి విజయ్ బొందయ్య అను వ్యక్తి డ్యూటీలో ఉన్న పోలీసులతో దురుసుగా మాట్లాడుతూ పోలీసులను నెట్టివేస్తూ గొడవ చేస్తూ పోలీసు విధులకు ఆటంకం కల్పించినందుకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనూష తెలిపారు ఈ సంఘటన వివరాల్లోకి వెళితే హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ మరియు హోంగార్డు ఎల్లయ్య శుక్రవారం రోజు అర్థరాత్రి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో డయల్ 100 కి ఒక వ్యక్తి ఫోన్ చేసి వాళ్ళ ఏరియాలో ముగ్గురు అనుమానిత వ్యక్తులు తిరుగుతున్నారు అని అర్ధరాత్రి1:30 కి కాల్ రాగా వెంటనే హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ మరియు హోమ్ గార్డ్ ఎల్లయ్య గుమ్లాపూర్ గ్రామానికి వెళ్ళుండగా ఇద్దరు వ్యక్తులు ఎదురవగా వారిని విచారించగా వారికి రాగంపేట గ్రామస్తులని వారి మోటార్ సైకిల్ లో పెట్రోల్ అయిపోగా గుమ్లాపూర్ లో పెట్టి గుమ్లపూర్ నుండి చొప్పదండికి నడుచుకుంటూ వస్తుండగా గ్రామస్తులు తమను దొంగలు అనుకొని వెంటపడితే వారు పైన తెలిపిన విధంగా మోటార్ సైకిల్ లో పెట్రోల్ అయిపోయిందని నడుచుకుంటూ వస్తున్నామని తెలిపినారు వెంటనే వారిద్దరిని తీసుకొని గుమ్లాపూర్ కి వెళ్ళగా అక్కడ వారి మోటార్ సైకిల్ ఉంది అదే సమయానికి అక్కడ కొందరు వ్యక్తులు ఉండగా పోలీసు వారు వారితో మీకు కనిపించిన అనుమానిత వ్యక్తులు దొంగలు కారు వాళ్ళ బైక్ పెట్రోల్ అయిపోతే నడుచుకుంటూ వెళ్తున్నారు కాబట్టి వారి బండి మాకు అప్పగించండి పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి విచారిస్తాము అని చెప్పగా అక్కడ ఉన్న కోలాపురి విజయ్ తండ్రి పేరు బొందయ్య అను వ్యక్తి పోలీసులతో దురుసుగా మాట్లాడుతూ జీవులో ఉన్న వారిని మాకు అప్పగించండి వారిని కొడతాము మీకు బండి ఇవ్వము అని అరుచుకుంటూ పోలీసులను నెట్టివేస్తూ గొడవ చేసి పోలీసు విధులకు ఆటంకం కల్పించినాడు. హెడ్ కానిస్టేబుల్ రవికుమార్ ఫిర్యాదు మేరకు కోలపురి విజయ్ మీద కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు

# వినాయక నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలి కేఎల్ఆర్



**అక్షర విజేత మహేశ్వరం**యువకులు. పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో గంగమ్మ ఒడికి చేర్చాలి,మహేశ్వరం నియోజకవర్గంతో పాటు యావత్ తెలంగాణలో జోరుగా సాగుతున్న మహా గణపతుల నిమజ్జనాల్లో జాగ్రత్తలు పాటించాలని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కోరారు.యువకులు తప్పకుండా పోలీసు వారి సూచనలు – నిబంధనలు పాటించాలని కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారుజులూస్ తోపాటు స్వామి వారి ఊరేగింపులో టపాసులు కాల్చేటప్పుడు వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు లేకుండా... ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని యువతకు కిచ్చెన్న సూచించారు. నవరాత్రులు ఎంతో నిష్ఠతో చేసి శోభాయాత్రలో మద్యం సేవించి రావటం తప్పు. కాబట్టి మంచి ఆధ్యాత్మిక చింతనతో బొజ్జ గణపయ్యను వీడ్కోలు పలకాలని లక్ష్మారెడ్డి తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చీమలదండు లాగా క్యూ నిబంధనలు పాటించాలన్నారు కేఎల్ఆర్.చెరువులు, హుస్సేన్ సాగర్ తీరా తెలంగాణ ప్రభుత్వం నిమజ్జనాలకు అన్ని ఏర్పాట్లు చేసి.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కేఎల్ఆర్ గుర్తు చేశారు.

# వినాయకులను దర్శించుకున్న డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన కమ్మర్ పల్లి గ్రామంలో గల వింగ్స్ యూత్, గంగపుత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించి




ప్రతిరోజు పూజలు నిర్వహిస్తున్న, గణపతి మండపాలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి శనివారం సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆయనతో పాటు కమ్మర్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట్ రవి, ఉత్నూర్ ప్రదీప్, రాజేంద్ర ప్రసాద్, బుచ్చి మల్లయ్య, కృతం గంగారెడ్డి, రిత్విక్, సుంకరి గంగాధర్, నర్సయ్య పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు, నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో భక్తులతో పాటు భజించి, అన్నదాన సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

# ఘనంగా డిసిసి జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**అక్షరవిజేత:కంగ్టి**మండల కేంద్రమైన కంగ్టి లోని సుభాష్ చంద్రబోస్ చౌక్ వద్ద మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దలు, మృదుస్వభావి, మన ప్రియతమా నేత డిసిసి జనరల్ సెక్రెటరీ పి చంద్రశేఖర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంగ్టి గ్రామ అధ్యక్షుడు చంద్ర రెడ్డి , సిద్దేశ్వర చైర్మన్ వెంకన్న సౌకారి, మాజీ చైర్మన్ మనోజ్ పాటిల్ , దామ నాగన్న, నాగనాథ్ మాస్టర్,కుర్ర్ శ్రీనివాస్ రెడ్డి భూమ్ రెడ్డి , మొహమ్మద్ మధరుద్దిన్,శైక్ హాజీ,సర్దార్,జని సబ్, ఇంజమూరి విట్టల్, డేవిడ్,కలే రాజు, ఇతరులు పాల్గొన్నారు.వేడుకలు అనంతరం కంగ్టి ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది.

# గురుకుల విద్యార్థు లకు పెన్నులు, చాక్లెట్ లు పంపిణి

**అక్షరవిజేత,కంగ్టి :** డీసీసీ ప్రధాన కార్యదర్శి పెట్లోళ్ల చంద్ర శేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా విరభి మాని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకుడు రాథోడ్ లక్ష్మన్ రాజారాం తాండ వారు, శనివారం నాడు గురుకుల విద్యాలయమ్ లో డీసీసీ ప్రధాన కార్యదర్శి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ వారి పేరు పై విద్యార్థుల కు నోట్ బుక్ పెన్నులు పంపిణీ చేసారు. వారు మాట్లాడుతు ప్రతి ఒక్క విద్యర్థి ఏదో ఒక గోల్ ఏర్పాటు చేసుకొని తమ చదువు ను కొనసాగించాలని,, ఉన్నత చదువు లు చదివి ప్రజా లకు ఆదర్శం గా ఉండాలి అలాగే డీసీసీ ప్రధాన కార్యదర్శి ఒక్క మంచి నాయకుల అడుగు జాడల్లో నడచు కుని సమాజ సేవ చేస్తున్నామన్నారు,



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## పాంచజన్య యువజన సంఘం మహాగణపతి ని దర్శించుకున్న జాతీయ నాయకులు మురళీధర్ రావు, నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాములు అందెల

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిజన్ లోని హుడా కాంప్లెక్స్ లో పాంచజన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మహా గణనాథుడిని జాతీయ నాయకులు మురళీధర్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్,తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాంచజన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పెరాల శేఖర్ జి, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆరుట్ల సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టా ఉపేందర్ రెడ్డి, సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులు సిద్దు ముదిరాజ్, చిన్న సురేష్ ముదిరాజ్, రంజిత్, కిరణ్, మాజీ కౌన్సిలర్ స్వరూప, మహిళా మోర్చా నాయకురాలు రాజ్యలక్ష్మి, బిజెపి, బిజెవైఎం నాయకులు మరియు ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.



## క్రీడాభివృద్ధికి ఖేలో ఇండియా ఎంతగానో ఉపయోగపడుతుంది

-సైక్లింగ్ లీగ్ పోటీలు ప్రారంభం

-నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఖేలో ఇండియా, కేంద్ర ప్రభుత్వ సహకారంతో తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్, నిజామాబాద్ జిల్లా సైక్లింగ్ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ రోడ్ లో ఖేలో ఉమెన్స్ లీగ్ రోడ్ సైక్లింగ్ పోటీలను ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, నిషా విద్యార్థి, అసిస్టెంట్ డైరెక్టర్, స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియాలు ప్రారంభించారు. ఈ సదర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ మహిళల క్రీడాభివృద్ధికి ఖేలో ఇండియా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. దక్షిణ భారత దేశములోని రాష్ట్రాలలో (300) మంది పైన బాలికలు, మహిళలు ఈ సైక్లింగ్ క్రీడలో పాల్గొనడం చాలా హర్షదాయకం అని అన్నారు. సైక్లింగ్ క్రీడా వలన ఆరోగ్యకరంగా, ఉల్లాసంగా గడపవచ్చని అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ దక్షిణ భారత సైక్లింగ్ పోటీలు ఇక్కడ నిర్వహించడం నిజామాబాద్ కే గర్వకారణం అని అన్నారు. మహిళల క్రీడా కొరకు కేంద్ర ప్రభుత్వము ప్రోత్సాహము కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమములో నిషా విద్యార్థి, అసిస్టెంట్ డైరెక్టర్, స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఈగ సంజీవ్ రెడ్డి, సైక్లింగ్ జిల్లా అధ్యకులు కృపాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర నిజామాబాద్ జిల్లా కార్యదర్శి భూలోకం విజయకాంత్, ఉపాదక్ష్యులు రాజ్ కుమా మర్ సుబేదార్, పి.నర్సింగ్ రావ్, సూర్యప్రకాష్, డాక్టర్ మాక్స్ వెల్ ట్రెవర్, సీఎఫ్ఐ అబ్జర్వర్ సైక్లింగ్ కోశాధికారి వెంకట్ నర్సయ్య, సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధి పాషా పాల్గొన్నారు.

## కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని కోటగల్లి మాల సంఘం ఆధ్వర్యంలోని జై భారత్ సేవా గణేష్ మండలి వారిచే శనివారం మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు 300 మందిపైగా భక్తులకు అన్నదానం చేశారు. ప్రతి ఏడాది చేస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగల్లి మాల సంఘం అధ్యక్షులు సక్కి చంద్రశేఖర్, ??ప్రధాన కార్యదర్శి సాదు అనిల్, కోశాధికారి సక్కి రాములు, ముఖ్య సలహాదారులు చెక్క సాగర్, సుంకరి లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులు సక్కీ సతీష్, ఉపాధ్యక్షులు నల్ల రాజారావు, సాదు పోశెట్టి, ఆసది రాజలింగం, సుంకరి అబ్బయ్య, సక్కి రఘు యువజన నాయకులు సాదు సచిత్, సాదు మహేష్ జిట్ట సన్నీ, సాదు లవన్, సాదు రంజిత్, సక్కి సంపత్, జిట్ట ఉదయ్, సాదు వినోద్, సాదు రాజేష్, సాదు అభికుల సభ్యులు పుట్ట బాలయ్య జిట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## వీపనగండ్ల మండల నూతన ఎస్సైగా కె.రాణి

**అక్షర విజేత వీపనగండ్ల:**వీపనగండ్ల మండల నూతన ఎస్సైగా కే రాణి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఇలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడకుండా శాంతియుత వాతావరణం లో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని అదేవిధంగా పోలీస్ యంత్రాంగం కూడా ప్రజలతో ఫ్రెండ్లీ పోలీస్ పద్ధతిలో మీకు సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేస్తారని ప్రజలకు తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా బంగారు భవిష్యత్తు వైపు తమ జీవితాన్ని మలుచుకోవాలని సలహా ఇచ్చారు. మహిళల రక్షణ కోసం అన్ని వేల పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని వారు తెలిపారు. గతంలో ఎస్సైగా పనిచేసిన నందికర్ మల్దకల్ మండలానికి బదిలీ అయ్యారు.




## నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ఇన్ స్టాలేషన్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని నారాయణ పాఠశాలలో క్యాబినెట్ ఇన్ స్టాలేషన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. పాఠశాలలో హెడ్ గర్ల్, హెడ్ బాయ్ లుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి నారాయణ పాఠశాలల జీఎం గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. హెడ్ బాయ్ గా సాయి స్మరణ్, హెడ్ గర్ల్ గా పౌర్ణమి రాథోడ్, డిప్యూటీ హెడ్ బాయ్ రితేష్ (8వ తరగతి), డిప్యూటీ హెడ్ గర్ల్ హిమాని (8వ తరగతి), హెడ్ బాయ్ అద్విత్ (5వ తరగతి), హెడ్ గర్ల్, డి.వైష్ణవి (5వ తరగతి) లకు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివాజి పటేల్, జోనల్ కోఆర్డినేటర్లు మహేష్, కల్పన, ప్రిన్సిపాల్ జ్యోత్స్న, ఎడి అరుణ్, వీసీలు అక్షిత, అనిలా తదితరులు పాల్గొన్నారు.



## వేల్పూర్ లో వినాయకుడిని దర్శించుకున్న మానాల మోహన్ రెడ్డి




**అక్కర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ గ్రామంలో గల గాంధీ యూత్ గణేష్ కమిటీ, మహా యూత్, ముదిరాజ్ గణేష్ కమిటీల ఆధ్వర్యంలో గణపతి మండపాలను దర్శించి వినాయకుడికి పూజలు నిర్వహించిన మానాల మోహన్ రెడ్డి, అనంతరం ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేష్, సొసైటీ డైరెక్టర్ రాజేందర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దామోదర్ గౌడ్, మహిళ అధ్యక్షురాలు స్వరూప ఇంద్రాగౌడ్, మండల యూత్ అధ్యక్షులు రాము, నరేందర్, రమణ, గంగయ్య, వినోద్, మల్లయ్య, శోభన్, మహేందర్, రమేష్ పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వో ని కలిసిన ఆర్టిఐ కార్యకర్తలు



**అక్షరవిజేత కోదాడ.** కోదాడ పట్టణ ఎమ్మార్వో గా నూతన బాధ్యతలు స్వీకరించిన వాజిద్ అలీ గారిని ఆర్టిఐ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందించడం జరిగినది వాజిద్ అలీ మాట్లాడుతూ కోదాడ పట్టణ ఎమ్మార్వో గా రావడం నాకు ఎంతో శుభసూచికమని మీ ఆర్టిఐ కార్యకర్తలు నన్ను కలవడం నాకు ఎంతో ఆనందదాయకమని మీకు ఆర్టిఐ ద్వారా ఎలాంటి సమాచారం కావాలన్నా మేము అందుబాటులో ఉంటామని మేము పని చేసేది ప్రజల కోసమేనని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు

## గణేశునికి పూజలు చేసిన బజరంగ్ దళ్ కన్వీనర్ కనకయ్య



**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం అయినాపూర్ గ్రామం పోచమ్మ కాలనీ గణేషుని వద్ద బజరంగ్ దళ్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ తాళ్లపల్లి కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో గణేశునికి పూజలు చేసి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## కస్తూరిబా పాఠశాల తనిఖీ

**అక్షర విజేత, ఎర్గట్ల :** ఏర్గట్ల మండల కేంద్రంలోని కేజీబివి బాలికల గురుకుల పాఠశాలను ఎంపిడిఓ వెంకటేశ్వర్లు,



ఎంపీఓ శివచరన్ లు తనిఖీ చేశారు. పాఠశాల రికార్డు, విద్యార్థి వసతి గృహాలు, ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసి పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ సెక్రెటరీ జాకీర్ హుస్సేన్, మండల ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ ఆఫీసర్ శివచరణ్, కస్తూరిబా పాఠశాల ఎస్వో సంధ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రథసారథి కి జన్మదిన శుభాకాంక్షలు

చల్లా నరసింహారెడ్డిని శాల్వాతో సన్మానించిన గ్రామ శాఖ అధ్యక్షులు



**అక్షర విజేత మహేశ్వరం** తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్శ్రీచల్లానరసింహరెడ్డి ,అన్న కి రంగారెడ్డి జిల్లా ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శాలువాతో సన్మానించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కందుకూరు మండల ఉపాధ్యాక్షులు సయ్యద్ అజీజ్ , సీనియర్ నాయకులు... పాండురంగారెడ్డి, సభవత్ గణేష్ ,పి రవి ,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు

**అక్షర విజేత మహేశ్వరం**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,చైర్మన్ టీయూఫ్ఐడిసి పెద్దలు మా అభిమాన నాయకులు చల్లా నర్సింహారెడ్డి,అన్న పుట్టిన రోజు సందర్భంగా, జిల్లా పార్టీ ఆఫీసులో వారికి సాల్వతో సన్మానించి కేక్ కట్ చేయడం జరిగింది ,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు దయాకర్ రెడ్డి, టిపిసిసి సోషల్ మీడియా అడ్వైజర్ భాస్కర్ మహేశ్వరం కాంసెన్సీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర చంద్రమోహన్, మీర్పేట్ మున్సిపాలిటీ సోషల్ మీడియా అధ్యక్షులుసిద్దేశ్వర చారి,బడంగ్పేట్ సోషల్ మీడియా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, తరుణ్ గోల్కొండ రాజేందర్,ఎర్ర నవీన్ కుమార్,కార్యక్రమంలో పాల్గొనరు,ఎర్ర చంద్రమోహన్మహేశ్వరం నియోజకవర్గంసోషల్ మీడియా అధ్యక్షులు
మాజీ గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు



## ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

-ప్రెస్ క్లబ్ లో వైభవంగా భజన సంకీర్తనలు

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మేఘన సుబేదార్, రాజ్ కుమార్ సుబేదార్, భజన బృందం తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ గణేష్ మండలిలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి పారవశ్యంతో ఆలపించిన పాటలతో ప్రెస్ క్లబ్ ప్రాంతమంతా ఒక ఆధ్యాత్మిక వాతవరణం నెలకొంది. భక్తిశ్రద్ధలతో విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భజన బృందం సభ్యులను ప్రెస్ క్లబ్, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైట్ల సుబ్బారావు, అవినాష్, భాస్కర్ (న్యాయవాది) మేఘన సుబేదార్, రాజ్ కుమార్ సుబేదార్, సంతోష్ సుబేదార్, సునీల్, అశోక్, దత్తు, శివ (లడ్డు) భజన బృంద సభ్యులు హాజరయ్యారు.




## నీలకంఠేశ్వరాలయంలో మహా అన్నదానం

**అక్షర విజేత, నిజామాబాద్ సిటీ :** గణపతి నవరాత్రుల సందర్భంగా నీల కంఠేశ్వర్ ఆలయంలో ఏర్పాటు చేసిన పూజ అన్నదానం కార్యక్రమనికి ముఖ్యఅతిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మ రక్షణకై యావత్ హిందూ సమాజం యువతీ యువకులు చిన్నారులంతా కలిసి భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రులు నిర్వహించడం హిందువుగా గర్వించు దగ్గ విషయం అన్నారు. హిందువుల ఐక్యత 9 రోజులే కాకుండా భవిష్యత్తులోనూ హిందూ సమాజానికి హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చినా హిందువులంతా ఐక్యతతో జయించాలన్నారు హిందువులపై జరుగుతున్న దాడులు దృష్టిలో పెట్టుకొని హిందువులంతా ఏకం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, బీజేపీ నాయకులు ఆనంద్, పవన్ ముందడ, కార్తీక్, హరీష్, శేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాలను దర్శించుకున్న బోర్ర హనుమాన్ యూత్ సభ్యులు

**అక్షర విజేత, ఆర్మూర్ :** ఏకాదశిని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన బోర్ర హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు, పలు పెద్దలు కలిసి కాల్వ నరసింహ స్వామి వారిని దర్శించుకొని అక్కడ నుండి నేరుగా (కదిలి పాపహరేశ్వర లింగం) స్వామిని కల్లూరు సాయిబాబా, కోరాడి గణపతిని దర్శించుకున్నారు. యూత్ సభ్యులందరూ కలిసి పాలాజ్ (చెక్క) గణపతి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు, కరువు కాటకాలు లేకుండా సుభిక్షంగా ఉండాలని గణనాథుని వేడుకున్నమని తెలిపారు. యూత్ తరపున ఈ దేవాలయాలను దర్శించుకున్నందుకు సంతోషకరంగా ఉందని యూత్ సభ్యులు తెలిపారు. ఈ తీర్థయాత్రలో నీలం రవి, బోధిరే తిరుపతి, పురస్తు లింబాద్రి, సుమన్, తరుణ్ నరేష్,లింబాద్రి, ప్రవీణ్, నరేష్, హరీష్ రఘు, శ్రీకాంత్, నవీన్, సుఖేష్, వినేష్ సతీష్, వివేక్, రాజు, అజయ్, బన్నీ, ప్రణీత్, శీను, వికాస్, రమేష్, హనుమంతు, స్వామి, శ్రీనివాస్, లింబాద్రి, గంగాధర్ పాల్గొన్నారు.



## చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యత-తేజశ్రీ



సాహసానికి వెనకడిగేయని చిచ్చరపిడుగు

కబడ్డీ అండర్ 17 విభాగంలో మొదటి ప్రైజ్

**అక్షరవిజేత,చారకొండ:**చదువుతోపాటు సాసానికి వెనకడిగేయని చిచ్చరపిడుగు మారుమూల ప్రాంతానికి చెందిన కోట్ర తేజశ్రీ కబడ్డీ పోటీలో మొదటి విజేత టీముగా నిలిచారు.నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామానికి చెందిన కొట్ర వెంకటయ్య కుమార్తె కోట్ర తేజశ్రీ,మెదక్ జిల్లా తూప్రాన్ మండలం లోని ప్రభుత్వ గురుకల పాఠశాల (బాలికల) లో పదవ తరగతి చదువుతున్నారు.తేజశ్రీ చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యత చాటుతూ,మెదక్ జిల్లా లో అండర్ 17 కబడ్డీ విభాగంలో పాఠశాల నుండి కబడ్డీ టీంకు కెప్టెన్ ఉంటూ రెండు రోజుల క్రితం మెదక్ జిల్లాలో జరిగిన కబడ్డీ పోటీల్లో జిల్లా నుండి మొదట విజేత టీం గా గెలుపొందారు.తేజశ్రీ ఒక మారుమూల ప్రాంతానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టి చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యతను




చాటుతూ ముందంజలో ఉంటూ చురుకుగా పాల్గొంటూ,ఇప్పటికే గత సంవత్సరం రన్నింగ్ పోటీలో బహుమతులు సొంత చేసుకుంటూ తనది కాని జిల్లాలో తన సొంత జిల్లా అయినా నాగర్ కర్నూల్ జిల్లా,చారకొండ,మండలం చంద్రాయన్ పల్లి గ్రామం పేరు ను ఎల్లలు దాటించి కీర్తి ప్రతిష్టలు నిలబెట్టిన తేజశ్రీ కి కుటుంబ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు,ప్రత్యేకంగా మాదిగ సంఘం ఆధ్వర్యంలో హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ మరెన్నో బహుమతులు గెలుచుకొని తల్లిదండ్రుల పేర్లు నిలబెడుతూ, కీర్తిప్రతిష్టలుతేవాలని కోరుతున్నారు.

అక్షర విజేత

# వినాయక నవరాత్రుల సందర్భంగా కుంకుమ పూజలు




**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి పట్టణంలోని గణేష్ నగర్ లో వినాయకుని మండపం వద్ద మహిళలతో కుంకుమ పూజలు జరిపించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొక్కుల రామ్మోహన్ కొక్కుల రామచంద్రం గౌడ లక్ష్మయ్య బాలి చంద్రమౌళి మహిళలు శెట్టిపల్లి అంజన కొక్కుల మమత మంజుల శిలగాని లలిత గౌడ భారత లక్ష్మీ వసంత కస్తూరి తనజ అనుమల ప్రమీల రమా మహిళలందరూ ఉత్సాహంగా కుంకుమ పూజ లో పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ కేఎల్ఆర్



**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో అమీర్‌పేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ 500 కు గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతున్నది ఈ యొక్క పథకాన్ని అందరికీ అందచేసిన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ యాదయ్య, మరియు గ్రామ శాఖ అధ్యక్షులు ఏ, రాజేందర్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఆవుల రఘుపతి ,కేజె ,ప్రసాద్, కడల భాస్కర్, మరియు ఎర్ర చంద్రమోహన్, మరియు గోల్కొండ శ్రీనివాస్ . వర్కల రమేష్ గౌడ్ ,ఎర్ర నవీన్ కుమార్.ఎర్ర తొంట ఈశ్వరయ్య ,గళ్ళ అనిల్,మరియు రేషన్ డీలర్లు మన్నసపల్లి కృష్ణ గౌడ్, బస్వ సందీప్ గౌడ్,ఈ యొక్క కార్యక్రమంలో తదిరులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ దుర్మరణం

**అక్షర విజేత, నిజామాబాద్ క్రైం :** నగరంలోని ఎన్ఎన్ పంక్షన్ హల్ వద్ద బోలేరో వాహనం డికోని మహిళ దుర్మరణం చెందింది. ఈ సంఘటన శనివారం మధ్యాహ్నం జరిగింది. నవిపేట్ మండలం కోస్గి గ్రామానికి చెందిన మ్యాతరి సంగీత (45) తన భర్త అబ్బయ్యతో కలిసి బైక్ పై నిజామాబాద్ వైపు వెలుతుండగా ఈ ప్రమాదం జరిగింది. గుర్తు తెలియన వాహనం డికోట్టడంతో సంగీత అక్కడికక్కడే చనిపోయింది. అబ్బయ్య కల్లేదుటే భార్య దుర్మరణం చెందడంతో అతను స్వల్పగాయాలతో బయటపడిన షాక్ నుంచి తెరుకోలేదు. హస్టల్ లో ఉండి చదువుకుంటున్న తన పిల్లలను కలిసేందుకు భార్య, భర్తలు వెలుతుండగా ఈ ప్రమాధం జరిగినట్లు తెలిసింది. ఈ మేరకు నగరంలోని 6వ టౌన్ పోలిసులు కేసు నమోదు చేసి డేడ్ బాడిని పోస్టు మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.



# వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ గ్రామంలో గల ఎస్సీ, బీసీ, కాలనీలో వారియర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్దకు, పలు యువజన సంఘాలు ఏర్పాటుచేసిన మండపాల వినాయకుల వద్దకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి విచ్చేసి ఆయా మండపాలలో ప్రతిష్టించిన వినాయక ప్రతిమలను సందర్శించి, వినాయకునికి పూలమాలలు వేసి, పసుపు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక మండపాల సందర్శనకు విచ్చేసిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి, ఎస్సీ, బీసీ, కాలనీ కమిటీ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, కాలనీవాసులు, వారియర్ యూత్ సభ్యులు, వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి పూలమాలలు వేసి, శాలువలు కప్పి, సత్కరించి, సన్మానించి, ఘనంగా స్వాగతం పలికారు. ఆయన వెంట మండలకాంగ్రెస్



నాయకులు ముత్యాల రాములు, మోర్తాడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుప్పల అశోక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిర్మాజీ గోపి, సీనియర్ నాయకులు వైస్ట్రీ వైశ్రీ ఏలాల శ్రీనివాస్, మోర్తాడ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జక్కం అశోక్, మండల యువజన సంఘం అధ్యక్షులు మారోడి సురేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు, అన్నదానాలు

**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ లోని కింగ్స్ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మోర్తాడ్ పోలీస్ స్టేషన్ పక్కన మండపంలో కింగ్స్ యూత్ గణేష్ మండలి నిర్వాహకులు వినాయకుని ప్రతిమను ప్రతిష్టించి, ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వినాయక నవరాత్రుల ఉత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం మహిళలు అధిక సంఖ్యలో విచ్చేసి వినాయక మంగళ హారతులతో ప్రత్యేక పూజలు జరిపి, దర్శనం చేసుకుంటున్నారు. ప్రతిరోజు భక్తులు వినాయకుడికి హిందూ ధర్మ పద్ధతిలో నైవేద్యాలు సమర్పిస్తూ, రాత్రి భోజనాలు కీర్తనలు చేస్తూ గ్రామస్తులను ఆకట్టుకుంటున్నాయి. శనివారం భజన మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి సుమారు 600 పైగా భక్తులు వచ్చేసి వినాయకునికి ప్రత్యేక పూజలు జరిపి, అన్నదాన కార్యక్రమంలో భుజించి విజయవంతం గావించారు.



# హాస్టల్, రెసిడెన్షియల్ స్కూళ్లను తనిఖీ చేసిన కలెక్టర్

**-నిర్వహణ తీరుపై సంతృప్తి వెలిబుచ్చిన జిల్లా పాలనాధికారి**


అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నగరంలోని వినాయకనగర్ లో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని, మోపాల్ మండలం కంజరలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, ఆఫీస్, స్టాఫ్ రూమ్ లు తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. బోధనా సిబ్బంది హాజరును, సీ.సీ కెమెరాల పనితీరును పరిశీలించారు. విద్యార్థులను పలుకరించి వారికి అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, రోజువారీ దినచర్య గురించి ఆరా తీశారు. జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో నూతనంగా నిర్మించిన భవన సముదాయం, డార్మెటరీని సందర్శించారు. హాస్టల్, రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్వహణ సజావుగా ఉండడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇంకనూ ఏమైనా



మౌలిక సదుపాయాలు అవసరం ఉన్నాయా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. సరిపడా సిబ్బంది, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, నీటి వసతి వంటి అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే వినాయకనగర్ సంక్షేమ వసతి గృహానికి చెందిన విద్యార్థినులు అనునిత్యం బోర్గం(పి) పాఠశాలకు వెళ్లి వచ్చేందుకు రవాణా వసతి లేక ఇబ్బందులు పడుతున్నారని, బడి వేళల్లో ఉదయం, సాయంత్రం పూట బస్సు సదుపాయం కల్పించాలని హాస్టల్ నిర్వాహకులు కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ వెంట జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి నిర్మల, సహాయ సంక్షేమ అధికారి భూమయ్య, మోపాల్ ఎంపీడీఓ రాములు తదితరులు ఉన్నారు.

# సీతారాం ఏచూరి మరణం శ్రామిక వర్గానికి అనగారిన వర్గాలకు తీవ్ర లోటు

**అక్షర విజేత గజ్వేల్ :**సిఐటీయు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్యసిఐటియు, కెవిపీఎస్ సంఘాల ఆధ్వర్యంలో మార్కుక్ మండల కేంద్రంలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మరాఠి కృష్ణమూర్తి, మర్కుక్ కె వి పి ఎస్ డివిజన్ నాయకులు మాజీ సర్పంచ్ నరసింహులు మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం శ్రామిక వర్గాలకు అణగారిన కులాలకు తీవ్ర నష్టదాయకమని అన్నారు. దేశంలో దళితులు మహిళలు మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని వాటన్నిటికీ రక్షణగా ఏచూరి నిలబడ్డారని రాజ్యాంగ విలువల కోసం రక్షణ కోసం దేశంలోని లౌకిక వాళ్ళ పార్టీలను ఏకం చేసి ప్రజాస్వామ్య హక్కుల కోసం నిలబడ్డారని తెలిపారు ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని భారత రాజ్యాంగం రక్షణ కోసం పోరాటం నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షులు పొట్టోల్ల దాసు, కె వి పి ఎస్ నాయకులు పరశురాములు, రైటర్ పరుషరాములు, సిఐటియు నాయకులు మల్లేశం కుమార్,బాలయ్య, నర్సింలు, బాలరాజు, లక్ష్మి, వెంకటచారి తదితరులు పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

## డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**అక్షర విజేత చుంచుపల్లి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను ప్రారంభించారు.చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన వారికి అండగా ఉంటూ బాధితులు కోల్పోయిన నగదును తిరిగి వారు పొందే విధంగా సహాయం చేయడంలో తోడ్పడుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.సైబర్ నేరాల బారిన పడిన వారికి సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఒక్కొక్కరు చొప్పున 28 మంది సైబర్ వారియర్స్ ను కూడా కేటాయించడం జరిగిందని తెలియజేశారు.సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఎత్తులతో అమాయక ప్రజల డబ్బును వారి అకౌంట్ల నుండి కాజేస్తున్నారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పరిష్కారానికి ఈ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ కృషి చేస్తుందని తెలిపారు.కావున జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేసారు.సైబర్ నేరాల బారిన పడి నగదు కోల్పోయిన వారు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్ల బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేసి



బాధితులు తిరిగి తమ నగదును పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.సైబర్ నేరానికి గురైనట్లు ఎంత త్వరగా గ్రహించి ఫిర్యాదు చేయగలిగితే (గోల్డెన్ అవర్లో) అంత త్వరగా కోల్పోయిన నగదును కాపాడుకోవచ్చని తెలిపారు.ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన బాధితుల నుండి అందుకున్న ఫిర్యాదుల మేరకు 265 కేసులను నమోదు చేయడమైనది. రూ.2,61,62,175/-(రెండు కోట్ల అరవై ఒక్క లక్షల అరవై రెండువేల నూట డెబ్బై ఐదు) రూపాయలను సైబర్ నేరగాళ్ళ అకౌంట్ల నుండి తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు,ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు నాగరాజు,శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,1టౌన్ సీఐ కరుణాకర్.2టౌన్ సీఐ రమేష్ కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 16న నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

-సీపీ కల్మేశ్వర్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ముస్లింల పవిత్రదినమైన మిలాద్-ఉన్-నబీ పండుగ పురస్కరించుకొని ఈ నెల 16న భారీ ఊరేగింపు జరగనుంది. ఈ సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిజామాబాద్ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ నెల 16న ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు భారీ ఊరేగింపు కారణంగా కొన్ని మార్గాలలో ట్రాఫిక్ ఆంక్షలు విధించి, దారి మళ్లింపు చేసినట్లు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపారు. బోధన్ వైపు నుండి వచ్చే



వాహనాలు అర్సపల్లి చౌరస్తా, అర్సపల్లి రైల్వే గేట్, న్యూ కలెక్టరేట్, కాలూర్ చౌరస్తా, ఖాజా హోటల్, బైపాస్, ఎన్టీఆర్ చౌరస్తా మీదుగా ఆర్టీసీ బస్టాండ్ కు వెళ్ళాలని పేర్కొన్నారు. అలాగే నిజామాబాద్ నుంచి బోధన్ వైపు వెళ్ళు వాహనాలు ఆర్టీసీ బస్టాండ్, రైల్వే ఫ్లై ఓవర్, శివాజీ చౌక్, నిజాం కాలనీ, అర్సపల్లి రైల్వే గేట్ మీదుగా బోధన్ వైపు వెళ్లాలని సూచించారు.

# గణపతి పూజలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం

**అక్షర విజేత గజ్వేల్** :సిద్దిపేట జిల్లా గజ్వేల్ శివాలయం కాలనీలో ఏర్పాటుచేసిన మట్టి గణపతి మండపంలో నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం గణపతి పూజలో పాల్గొన్న తాజా మాజీ జెడ్పిటిసి ఏంబరి మంగమ్మ రామచంద్రం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపతి అనుగ్రహంతో అందరూ బాగుండాలని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందులో భాగంగా శివాలయ కాలనీలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, నిర్వాహకులను అభినందించారు, ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని, దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, కొండపోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గోలి సంతోష్,వినోద్,రాజు, కాలనీవాసులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడైన ఎమ్మెల్యే జారే

## అత్యవసర వైద్యానికి ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అక్షర విజేత దమ్మపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన కొందరు వైద్యం నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చంద్రుగొండ మండలానికి చెందినఐ.రాఘవేంద్ర అను పేషెంట్ కు అత్యవసర వైద్య ఖర్చుల నిమిత్తం రెండులక్షల యాభైవేల రూపాయలు అన్నపురెడ్డిపల్లి మండలం ఊటుపల్లి గ్రామానికి చెందిన కొవ్వాసి సతీష్ అను పేషెంట్లకు. వైద్య నిమిత్తం డబ్బులు అవసరమవగా వారి ఆర్థిక పరిస్థితి బాగా లేనందువలన ఎమ్మెల్యే జారె ఆదినారాయణని సంప్రదించగా వారు స్పందించి చికిత్సక డబ్బులను ఎల్ ఓ సి రూపంలో మంజూరు చేయించి హాస్పటల్ కి వెళ్లి సంబంధిత పేషెంట్ కు చెక్కును అందించారు. అనంతరం అదే హాస్పిటల్లో దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ జూపల్లి ఉపేంద్రబాబు. మరియు మరికొందరు అనారోగ్యంతో బాధపడుతూ ట్రీట్మెంట్ పొందుతుండగా వారందరిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్.గౌడ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మిండాహరి. తదితరులు పాల్గొన్నారు,





# ఎస్ఐ కే.రాణిని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత వీపనగండ్ల:** వీపనగండ్ల మండల కేంద్రానికి శనివారం నాడు నూతన ఎస్సైగా కే.రాణి బాధ్యతలు



చేపట్టడంతో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వంగల వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు,రైతుబంధు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య,ఎస్.వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లారం సుదర్శన్ రెడ్డి, చిన్నారెడ్డి, ధనుంజయ్,బాస్పరాజు గౌడ్,మోహన్, సంగ్యం వెంకటయ్య,సమ్మిరెడ్డి రవీందర్ రెడ్డి,ముదిగొండ గోపి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రసాద కార్యక్రమానికి విచ్చేసిన రెబ్బెన సబ్ ఇన్స్పెక్టర్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** రెబ్బెన మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ గణేష్ మండలి ఆధ్వర్యంలో శనివారం రోజున ఆదర్శకాలనీలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిధి గా రెబ్బెన సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ డోలాకాసి చంద్రశేఖర్ విచ్చేసి తీర్ధ ప్రసాదములు స్వీకరించినారు ఈ సందర్బంగా శ్రీ ఆదర్శ గణేష్ మండలి కమిటీ సభ్యులు ఎస్సై చంద్రశేఖర్ శాలువాతో సత్కారించినారు ఈ కార్యక్రమంలో రెబ్బెన ప్రజాప్రతినిధులు నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# శివమార్కండేయ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**అక్షర విజేత, ఏర్గట్ల** : మండల కేంద్రంలోని శ్రీ శివ మార్కండేయ యువజన సభ్యులు గణపతి వద్ద అన్నదాన నిర్వహించారు. యూత్ సభ్యులు భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతం, గణపతి పూజ నిర్వహించి గ్రామ ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ మార్కండేయ యూత్ సభ్యులు, పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు

అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## నిషేధిత అల్ప్రాజోలం విక్రయిస్తున్నముగ్గురి అరెస్టు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట్ మండలంలో ఆపరేషన్ నిర్వహించారు. ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ సిఐలు స్వప్న, వెంకటేష్, షాకిర్ హైమద్ లతో పాటు ఎస్సైలు, సిబ్బంది నాగిరెడ్డిపేట మండలం లింగంపేట్ గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. మాసాని పల్లికి చెందిన బండారి సిద్దిరామాగౌడ్ ను అదుపులోకి తీసుకుని అతని ద్వారా గాంధారి మండల కేంద్రంకు చెందిన ప్రవీణ్ గౌడ్, రుద్రారం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ గౌడ్ లను అదుపులోకి తీసుకున్నారు. మాసాని పల్లికి చెందిన బండారు బాబాగౌడ్ పరారీ అయ్యాడు. ముగ్గురి వద్ద నుంచి 3.340 గ్రాముల నిషేధిత అల్ప్రాజోలంను పట్టుకున్నారు. దాని విలువ బహిరంగ మార్కెట్లో రూ.33 లక్షలని తెలిపారు. పరారీలో ఉన్న బండారి బాబా గౌడ్ కోసం గాలిస్తున్నారు. నిందితుల వద్ద ఒక బైక్, రెండు మొబైల్ ఫోన్లను సీజ్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎ క్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు తెలిపారు.

## మెడికల్ షాప్ లో చోరి

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నిజామాబాద్ నగరంలోని 3వ టౌన్ పరిధిలో గల హమాల్ వాడిలోని మెడికల్ షాప్ లో చోరి జరిగింది. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగు చూసింది. హమాల్ వాడిలోని గజానన్ మెడికల్ షాప్ యజమాని సంతోష్ కుమార్ శుక్రవారం రాత్రి తాళం వేసి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి చోరికి పాల్పడ్డారు. మెడికల్ షాప్ లోని కౌంటర్ లో గల రూ.1,18,000 నగదును ఎత్తుకెళ్లారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలో ఓ వ్యక్తి చోరికి పాల్పడినట్లు కనబడుతుంది. ఈ మేరకు మూడవ టౌన్ ఎస్సై మహేష్ కుమార్ గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటన స్థలాన్ని క్లూస్ టీం వచ్చి వివరాలు సేకరించారు.

## తులే కలాన్ గ్రామ వినాయక మండపాని సందర్శించిన డిసిపి సునీత రెడ్డి.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం ప్రతినిధి :- ఇబ్రహీంపట్నం మండలం తూలేకలన్ (పెత్తుల్ల) గ్రామంలో వైయస్ఆర్ కాలనీలోని వినాయక మండపంలో నిలబడపెట్టిన వినాయకుని మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, ఏసీపీ కే పి వి.రాజులు సందర్శించి వినాయకుని పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కాలనీ వాసులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐలు సత్యనారాయణ, నరసింహ, ఎస్ఐ రామకృష్ణ, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్, వైయస్ఆర్ కాలనీ వినాయక మండప నిర్వాహకులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా అజయ్



అక్షర విజేత:చిగురుమామిడి: మండలంలోని రేకొండ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న గోదారి అజయ్ తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. శుక్రవారం కరీంనగర్ టీఎన్జీవో భవన్లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంఘం లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశంలో ఏర్పాటు చేసి ఎన్నికలను నిర్వహించారు. ఎలక్షన్ అధికారిగా ఎంపీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఎంపీవోలు ఎన్నికలను పర్యవేక్షించారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా గోదారి అజయ్ కుమార్, కార్యదర్శిగా భూక్య రమేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ సుస్మిత రెడ్డి, ట్రెజరీ అబ్దుల్ వహీజ్, ఉపాధ్యక్షులుగా పవన్ సాయి, మధుమిత రెడ్డి, వెంకటేష్, జాయింట్ సెక్రటరీగా రాకేష్, చవన్ లాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మీసా మల్లికార్జున్ ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గానికి, ఎన్నికలకు సహకరించిన పంచాయతీ కార్యదర్శులకు అజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి, సంఘం అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు అంజాగౌడ్ సేవలు మరువలేనివి

6వ వర్ధంతి సందర్భంగా అన్నదానం, పండ్ల పంపిణీ

తండ్రి మార్గంలో జర్నలిస్టు వృత్తి లో కొనసాగుతున్న తనయుడు కిషోర్ గౌడ్ ....



అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి:సీనియర్ జర్నలిస్టు అంజాగౌడ్ సేవలు మరువలేనివని మాజీ న్యాయమూర్తి భరత్ నగేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మారుతినగర్ లో స్నేహ సొసైటీలో అంజాగౌడ్ 6వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్నేహ సొసైటీలోని వికలాంగ,మానసిక విద్యార్థులకు బిస్కెట్లు.పండ్లు పంపిణీ చేశారు. అలాగే నగరంలోని వలస కూలీలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ న్యాయమూర్తి భరత్ నగేష్ మాట్లాడుతూ అంజాగౌడ్ జర్నలిజంలో గ్రామీణ స్థాయి రిపోర్ట్ నుంచి జిల్లా స్థాయి రిపోర్టర్ గా ఎదిగారన్నారు. ఎన్నో అవినీతి,అక్రమాలను వెలికి తీసి తన వంతు సమాజానికి సేవ చేశారన్నారు. పేద ప్రజల సమస్యలను ప్రభుత్వం,అధికారుల దష్టికి తీసుకువెళ్లడానికి నిత్యం కృషి చేశారన్నారు. తండ్రి బాటలోనే తనయుడు కిషోర్ గౌడ్ జర్నలిస్టు వృత్తిలో కొనసాగుతున్నారు. ఈ కార్యక్రమంలో మజ్నూర్, యువజన నాయకులు బిలేందర్ సింగ్ విజయ్ కుమార్ ,నరేందర్ గౌడ్, సాయి శ్యామ్ . తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన మహాత్మ జ్యోతిరావు బాపూలే విద్యార్థులు

అక్షర విజేత నర్సంపేటవరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన అండర్ 12,14 సంవత్సరాల బాలికల విభాగంలో నర్సంపేటలోని మహాత్మ జ్యోతిరావు బాపులే స్కూల్ విద్యార్థులు పరుగు పందెంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వర్షిత, సహస్ర,నయానిక,అక్షర గోల్డ్ మెడల్ సాధించారు..షాట్ పుట్ విభాగంలో రక్షిత, లేఖ సిల్వర్ మెడల్ సాధించారు..ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలు ఈనెల 18,19వ తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ మంగా తెలిపారు..జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ మంగా, పిఈటి శిరీష మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు



## గీతిక విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారకులైన ఎస్ఓ మరియు ఏఎన్ఎం ను సస్పెండ్ చేయాలి.

పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు.

అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి ముద్దిరాల కేజీబీవీ లో ఆరోవ తరగతి చదువుతున్న గీతిక ఆత్మహత్యాయత్నానికి కారకులైన ఏఎన్ఎం వెంకటమ్మ , ఎస్ఓ తేజలను తక్షణమే సస్పెండ్ చేయాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి డిమాండ్ చేశారు శనివారం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి లో విద్యార్థిని పరామర్శించి తల్లిదండ్రులతో మాట్లాడారు గత కొన్ని రోజులుగా విద్యార్థిని గీతికను ఏఎన్ఎం నువ్వు క్లాస్ లీడర్ గా ఉండొద్దని తమ బంధువుల అమ్మాయి మాత్రమే ఉండాలని ఇబ్బందికి పెడుతూ వేధిస్తుందని, హెల్త్ బాగా లేనప్పుడు టాబ్లెట్ల కోసం వెళ్ళినప్పుడు ఇవ్వకుండా రూమ్ లోకి తీసుకువెళ్లి చెంపల మీద గీతిక ను ఏఎన్ఎం వెంకటమ్మ కొట్టిందన్నారు. గీతిక వాళ్ళ తండ్రికి చెప్పి ఏఎన్ఎంతో మాట్లాడించిన ప్రయోజనం లేదన్నారు. విద్యార్థిని తండ్రి మాట్లాడిన దగ్గర నుండి ఇంకా గీతికను టార్గెట్ చేసిందన్నారు.




ఈ విషయంపై విద్యార్థిని గీతిక ఎస్ఓ తేజశ్రీ కి ఫిర్యాదు చేసినగాని ఎలాంటి స్పందించలేదని వారు అన్నారు. దీని ద్వారా మనస్థాపానికి చెందిన గీతిక పాఠశాల భవనంపై దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. శుక్రవారం ఉదయం విద్యార్థిని ఈ చర్యకు పాల్పడగా , ఎస్ఓ తేజశ్రీ మరియు సిబ్బంది అసలు విషయాన్ని దాచి వాటర్ టాప్ కాడ గీతిక కాలు జారిపడిందని అబద్ధం చెప్పి ఏరియా ఆసుపత్రికి తరలించారు అన్నారు. తల్లిదండ్రులకు కూడా తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. కలెక్టర్ గారు విద్యార్థినిని పరామర్శించడం సంతోషమని, కానీ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థిని గీతికకు మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు బొల్క పవన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడైన ఎమ్మెల్యే జారె

## అత్యవసర వైద్యానికి ఐదు లక్షల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**అక్షర విజేత దమ్మపేట** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గానికి చెందిన కొందరు వైద్యం నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చంద్రుగొండ మండలానికి చెందినఐ.రాఘవేంద్ర అను పేషెంట్ కు అత్యవసర వైద్య ఖర్చుల నిమిత్తం రెండులక్షల యాభైవేల రూపాయలు అన్నపురెడ్డిపల్లి మండలం ఊటుపల్లి గ్రామానికి చెందిన కొవ్వాసి సతీష్ అను పేషెంట్లకు. వైద్య నిమిత్తం డబ్బులు అవసరమవగా వారి ఆర్థిక పరిస్థితి బాగా లేనందువలన ఎమ్మెల్యే జారె ఆదినారాయణని సంప్రదించగా వారు స్పందించి చికిత్సక డబ్బులను ఎల్ ఓ సి రూపంలో మంజూరు చేయించి హాస్పటల్ కి వెళ్లి సంబంధిత పేషెంట్ కు చెక్కును అందించారు. అనంతరం అదే హాస్పిటల్లో దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ జూపల్లి ఉపేంద్రబాబు. మరియు మరికొందరు అనారోగ్యంతో బాధపడుతూ ట్రీట్మెంట్ పొందుతుండగా వారందరిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్.గౌడ్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మిండాహరి. తదితరులు పాల్గొన్నారు,

# తుర్కయంజాల్ మున్సిపాలిటీలో శర వేగంగా అభివృద్ధి పనులు.

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం ప్రతినిధి :** మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సుమారు 12 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మల్ రెడ్డి రాంరెడ్డి, చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్ లతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను విజయవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం స్వచ్ భారత్ మిషన్ లో భాగంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవ కార్యక్రమ పోస్టర్ ను మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ, ఫ్లోర్ లీడర్ కోషిక ఐలయ్య, కమిషనర్ అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు మాధవి మహేందర్ రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి, అనురాధ దర్శన్, కవిత శేఖర్ గౌడ్, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, నాయకులు మర్రి మహేందర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ.



**అక్షర విజేత, చండూరు :** చండూరు మండలం పుల్లెంల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రుద్ర గౌని సరస్వతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు మర్రి వినీషా రెడ్డి, రాణా సంగ్రామ్ రెడ్డి ల సహకారంతో సుమారు 75 వేల రూపాయల విలువైన స్కూల్ షూస్ ను వినీషా రెడ్డి తండ్రి అయిన బొబ్బల భాస్కర్ రెడ్డి చేతుల మీదగా 180 విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొబ్బల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నేను పుట్టిన ఊరికి ఏదో ఒకటి చేయాలనే నా చిరకాల కోరిక ఈ రోజు నా కూతురు ద్వారా నెరవేరిందని అన్నారు. చదువు కోవడానికి ఆర్థిక స్తోమత లేక చదువుకు దూరమవుతున్న వారిని తాము చేరదీసి చదివిస్తామని వెల్లడించారు.రాబోయే రోజుల్లో పుల్లెంల పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు బొబ్బల భాస్కర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ ప్రదీప్, ప్రెసిడెంట్ మైల అశోక్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ సంజీవ రెడ్డి, లయన్స్ క్లబ్ చండూరు ప్రెసిడెంట్ జానయ్య, ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ హైమావతి, పుర ప్రముఖులు బొబ్బల మురళి మనోహర్ రెడ్డి, గ్రామ యువత పిన్నింటి నరేందర్ రెడ్డి, పిన్నింటి వెంకట్ రెడ్డి, బొబ్బల మహేందర్ రెడ్డి, బొబ్బల శివ కుమార్ రెడ్డి, పెసర్ల హరీష్, ముక్కాముల రాజు, గుండెబోయిన దిలీప్, నకిరేకంటి రఘు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ లో ఘనంగా "హిందీ దివస్" వేడుకలు.



**అక్షర విజేత, చండూరు :** చండూరు మున్సిపల్ కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం జాతీయ హిందీ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామం లో హిందీ భాష పోషించిన పాత్ర, హిందీ జాతీయ భాషగా గుర్తింప బడటానికి గల ఆవశ్యకత గురించి వివరించారు. అంతే కాకుండా ప్రజలంతా హిందీ భాష నేర్చుకోవాల్సిన ఆవశ్యకత గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు తయారు చేసిన హిందీ భాష విశిష్టత ను తెలియచేసే వివిధ అంశాలను ప్రదర్శనగా ఏర్పాటు చేశారు. కాగా ఉత్తమ ప్రదర్శనకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు హిందీ భాష అధ్యాపకులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న గౌడ్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, ఎం.డి. నజీరుద్దీన్, కృష్ణయ్య, రాధిక, విజయ కుమారి, పుట్లీ బేగం, సంధ్యా రాణి, యాదయ్య, యాదగిరి,గణేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మురడి శ్రీ ఆంజనేయ స్వామికి విశేష పూజలు



**అక్షర విజేత డి హిరేహళ్ ప్రతినిధి** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డి హిరేహల్ మండలంలోని ప్రసిద్ధి గాంచిన మురడీ గ్రామమునందు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు శనివారం విశేషాలు నిర్వహించారు. శ్రీ మురడి ఆంజనేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. స్వామివారు ఆలయంలో అర్చనలు అభిషేకాలు విజేత పూజలు దీపారాధన చేసి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామాంజనేయులు పవన్ వారి భక్తులు పాల్గొన్నారు.

# రుద్రసేన ఆధ్వర్యంలో అన్నప్రసాదం



**అక్షరవిజేత,గాంధారి**గాంధారిలోని రుద్రసేన ఆధ్వర్యంలో గణపయ్యకు వేద బ్రాహ్మణులచే భక్తిశ్రద్ధలలో పూజల చేసి మహా అన్నదాన కార్యక్రమాన్నినిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ తానాజీ రావు తాజామాజీ సర్పంచ్ సంజీవ్సొసైటీ చైర్మన్ సాయికుమార్ హరేలే బంటీ సందీప్ రావు సాహెబ్ వడ్ల ప్రకాష్ తాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని బృందావన్ ఏసీ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా దీపోత్సవ కార్యక్రమం

**అక్షరవిజేత, జనగామ ప్రతినిధి:**జనగామ పట్టణంలోని



బాలాజీ నగర్ లో వినాయక మిత్ర బృందం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండప గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి కాలనీ వాసులు అంత ఏకమై భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారుఇందులో భాగంగా దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు శివ లింగం ఓం స్వస్తిక్ ఆకారంలో పూలతో,ప్రతిమలతో అలకరించి కాలనీ వాసులు దీపాలు వెలిగించి దీపారాధన చేశారు కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో విశేష పూజ కార్యక్రమాలతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అక్షర విజేత

# గీతా నగర్ గణేష్ మండపంలో అన్నదాన ప్రసాద వితరణ

**అక్షరవిజేత,జనగామ ప్రతినిధి:**జనగామ జిల్లా కేంద్రంలోని సిద్దిపేట రోడ్లో ఓం సాయి గార్డెన్ ఎదురుగా గీతా నగర్



కాలనీలో పిల్లలు ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ఓం సాయి గార్డెన్ ప్రొప్రైటర్ తాళ్లపల్లి నాగరాజు అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు పిల్లలు భూస ప్రనిత్ యాదవ్ భూసరత్విక్ యాదవ్ బండ్ల విద్యాచరన్ యాదవ్ బండ్ల వశీకర్ యాదవ్ జంగా రంజిత్ రెడ్డి వీరితోపాటు పెద్దలు సహాయ సహకారాలు అందిస్తూ దేవరాజు రాములు యాదవ్ రమేష్ యాదవ్ శశిధర్ రెడ్డి సంతోష్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రే హౌండ్స్, టాస్క్ ఫోర్స్ తరహాలోనే హైడ్రా పని

**హైడ్రాకు చట్టబద్దత వుంది**

**హైదరాబాద్**క్రెడాయ్ సమావేశంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం జులై 19న జీవో 99 ద్వారా హైడ్రా ఏర్పాటు చేసింది. హైడ్రాకు చట్టబద్దతా ఉందా లేదని ఈ రోజు కొంతమంది ప్రశ్నిస్తున్నారు. హైడ్రాపై కొంత మంది న్యాయస్థానాలకు కూడా వెళ్లారు. హైడ్రా చట్ట బద్దమైనదే. ఎగ్జిక్యూటివ్ రెజల్యూషన్ ద్వారానే హైడ్రాను ఏర్పాటు చేశారు. ప్లానింగ్ కమిషన్, క్యాబినెట్ సెక్రటేరియెట్, లా కమిషన్, ఏసీబీ, విజిలెన్స ఎన్ ఫోర్స్ మెంట్ ఎన్నో ఏర్పాటయ్యాయి. వచ్చే నెలలోపు హైడ్రాకు చట్టబద్దత కల్పిస్తూ ఆర్డినెన్స్ రాబోతుంది. హైడ్రా చట్టబద్దతపై ప్రభుత్వం పని చేస్తుంది. కేబినెట్ ఆమోదంతోనే విశేష అధికారులతో హైడ్రా ఆర్డినెన్స్ వస్తుంది. వాల్టా, మున్సిపల్, జీహెచ్ఎంసీ, నీటిపారుదల చట్టాల్లోని విశేషా అధికారులు హైడ్రాకు వస్తాయి. ఆరు వారాల తర్వాత అసెంబ్లీలో ప్రభుత్వం హైడ్రా బిల్లు తీసుకురాబోతుంది. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వడం లేదు. మున్సిపాల్టీలు, నీటిపారుదల, రెవెన్యూ శాఖలకు హైడ్రా సహకారంగా ఉంటుంది. గ్రే హౌండ్స్, టాస్క్ ఫోర్స్ తరహాలోనే హైడ్రా పని చేస్తుందని అన్నారు.

# కాంగ్రెస్ నేత సమ్మిరెడ్డి మృతి పట్ల టీపీసీసీ ఛీఫ్ సంతాపం

**హైదరాబాద్**కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్ సమ్మిరెడ్డి సమ్మిరెడ్డి హఠాత్తు మరణం పట్ల టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేసారు. సమ్మిరెడ్డి లాంటి ఒక ఆప్త మిత్రుణ్ని కోల్పోయాను. ఇది పార్టీకి వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. మూడు దశాబ్దాల పాటు సమ్మిరెడ్డి విద్యార్థి దశ నుంచి అనేక పదవులు నిర్వహించి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసారు . ఆయన కొడుకు తో మాట్లాడి సంతాపాన్ని తెలియజేసి సానుభూతిని మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. సమ్మిరెడ్డి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని అయన అన్నారు.

# ప్రతిపక్ష నేతలంటే మాకు గౌరవం

**కరీంనగర్**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హాట్ కామెంట్స్ చేసారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రజాస్వామ్యాన్ని ఖుని చేసింది. ప్రతిపక్ష హోదా లేకుండా సీఎల్పీ సీటును సైతం గుంజుకున్నారు. వాళ్ళ మాదిరిగా మేము ప్రవర్తించడం లేదని అన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష గొంతు వినిపించాలని కోరుకుంటున్నాం.ప్రతిపక్ష నేతలు అంటే మాకు గౌరవం ఉంది. అసెంబ్లీలో అధికార పార్టీ ఎవరో ప్రతిపక్ష పార్టీ ఎవరో స్పీకర్ వెల్లడించారని అన్నారు.

# గణనాథుడికి ప్రత్యేక పూజలు

**అక్షరవిజేత,మెదక్ ప్రతినిధి :**కుల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో గౌడ సంఘం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో పురోహితులు సాంబశివశర్మ ఆధ్వర్యంలో అంకం ఆంజనేయులు గౌడ్ నవ్య దంపతులు గణనాథునికి శనివారం నాడు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి 5 నైవేద్య లంబోదరుడికి సమర్పించారు. వాయుపుత్ర యువజన గౌడ యూత్ సంఘం సభ్యులకు గణేష్ విగ్రహాన్ని ఇప్పించిన దాత అయినందున నవ్య అంజా గౌడ్ దంపతులకు వరిగుంతం గౌడ సంఘ యువత సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు గణపతి నవరాత్రి ఉత్సవాల భాగంగా ప్రతి రాత్రి పూజలో దంపతులు చేత ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం యువజన నాయకులు ఉపేంద్ర



గౌడ్, కృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, శేఖర్ గౌడ్, బుచ్చ గౌడ్, మహేందర్ గౌడ్, రాజు గౌడ్, ఆంజనేయులు గౌడ్, సంతోష్, క్రాంతి కుమార్, లక్ష్మణ్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, సాకేత్ గౌడ్, అజయ్ గౌడ్ వీరితోపాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలి

**డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**అక్షర విజేత చుంచుపల్లి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ జిల్లా సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను ప్రారంభించారు.చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన ఈ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ద్వారా జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన వారికి అండగా ఉంటూ బాధితులు కోల్పోయిన నగదును తిరిగి వారు పొందే విధంగా సహాయం చేయడంలో తోడ్పడుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు.సైబర్ నేరాల బారిన పడిన వారికి సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో ఒక్కొక్కరు చొప్పున 28 మంది సైబర్ వారియర్స్ ను కూడా కేటాయించడం జరిగిందని తెలియజేశారు.సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఎత్తులతో అమాయక ప్రజల డబ్బును వారి అకౌంట్ల నుండి కాజేస్తున్నారని అన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ క్రైమ్స్ పట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల పరిష్కారానికి ఈ సైబర్ క్రైమ్స్ కో ఆర్డినేషన్ సెంటర్ కృషి చేస్తుందని తెలిపారు.కావున జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేసారు.సైబర్ నేరాల బారిన పడి నగదు కోల్పోయిన వారు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్



చేసి ఫిర్యాదు చేస్తే సైబర్ నేరగాళ్ల బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేసి బాధితులు తిరిగి తమ నగదును పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.సైబర్ నేరానికి గురైనట్లు ఎంత త్వరగా గ్రహించి ఫిర్యాదు చేయగలిగితే (గోల్డెన్ అవర్లో) అంత త్వరగా కోల్పోయిన నగదును కాపాడుకోవచ్చని తెలిపారు.ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల బారిన పడిన బాధితుల నుండి అందుకున్న ఫిర్యాదుల మేరకు 265 కేసులను నమోదు చేయడమైనది. రూ.2,61,62,175/-(రెండు కోట్ల అరవై ఒక్క లక్షల అరవై రెండువేల నూట డెబ్బై ఐదు) రూపాయలను సైబర్ నేరగాళ్ళ అకౌంట్ల నుండి తిరిగి బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు,ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు నాగరాజు,శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,1టౌన్ సీఐ కరుణాకర్.2టౌన్ సీఐ రమేష్ కొత్తగూడెం సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అరికెపూడి గాంధీ, సోదరుడు, కుమారుడిపై హత్యాయత్నం కేసు నమోదు

**హైదరాబాద్ సెప్టెంబర్ 14**హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి వ్యవహారంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై హత్యాయత్నం కేసు నమోదైంది. కౌశిక్‌రెడ్డి ఫిర్యాదుతో గచ్చిబౌలి పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. గాంధీ సోదరుడు, కుమారుడు పృథ్వీతోపాటు కార్పొరేటర్లు వెంకటేశ్ గౌడ్, శ్రీకాంత్‌లను నిందితులుగా చేర్చారు.ఈ నెల 12న కౌశిక్‌రెడ్డి నివాసంపై అరికెపూడి గాంధీ అనుచరులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. సవాళ్లు, ప్రతిసవాళ్ల నేపథ్యంలో కౌశిక్ రెడ్డిని హౌస్ అరెస్టు అంటూ ఇంటికే పరిమితం చేసిన పోలీసులు.. కూకట్‌పల్లి నుంచి కొండాపూర్ దాక 9 కిలోమీటర్లు మందీమార్బలంతో అరికెపూడి బయల్దేరినా పోలీసులు చూడనట్టే ఉండిపోయారు. భారీ కాన్వాయ్‌తో కౌశిక్ ఇంటికి చేరిన గాంధీ.. తన అరుచరులతో కలిసి ఆయన నివాసంపై దాడికి పాల్పడ్డారు. టమాటాలు, గుడ్లు, రాళ్లతో విధ్వంసం సృష్టించారు. ఇంటి అద్దాలు పగులగొట్టారు. పూల కుండీలను ధ్వంసం చేశారు.కాగా, ఇదే వ్యవహారంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సహా 15 మంది ఆయన అనుచరులపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద ఇప్పటికే రెండు వేర్వేరు ఎఫ్‌ఐఆర్‌లు నమోదుచేశారు. కౌశిక్‌రెడ్డితోపాటు గచ్చిబౌలి పోలీసులు సైతం ఎమ్మెల్యే గాంధీ, అతడి అనుచరులపై ఫిర్యాదులు చేయడంతో ఈ ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి. దాడి, హత్యాయత్నం చేసినట్టు కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు చేయగా, తమ విధులకు ఆటంకం కలిగించినట్టు గచ్చిబౌలి ఎస్‌ఐ మహేశ్‌కుమార్‌గౌడ్ సైతం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రెండు వేర్వేరు ఫిర్యాదులపై గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే గాంధీ సహా 15 మందిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఫిర్యాదు మేరకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతోపాటు అతడి అనుచరులు ఉప్పలపాటి శ్రీకాంత్, బీ గౌతమ్‌గౌడ్, రాంపల్లి వెంకటేశ్, జీ రాములు, నరేశ్, మేల శివ, రాధిక, మంజుల, చంద్రికగౌడ్, రంగం నాగేందర్‌యాదవ్, డీ వెంకటేశ్ గౌడ్, అశ్రఫ్, రఘునాథ్‌రెడ్డి, మోహన్‌గౌడ్ తదితరులపై 109(1), 189, 191(2), 191(3), 132, 329, 333, 324(4), 324(5), 351(2), రెడ్‌విత్ 190 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులను నమోదు చేశారు.తమ విధులకు ఆటంకం కలిగించారంటూ గచ్చిబౌలి ఎస్‌ఐ మహేశ్‌కుమార్‌గౌడ్ ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే గాంధీ సహా 15 మందిపై 189, 191(2),191(3), 61, 132, 329,333, 324(4), 324(5), 351(2) రెడ్‌విత్ 190 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. దీంతో దాడికి పాల్పడిన గాంధీ, అతడి అనుచరులపై రెండు వేర్వేరు ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయి.

# సిమ్లాలో కొనసాగుతోన్న సంజౌలి మసీదు వివాదం

**సిమ్లా సెప్టెంబర్ 14;**హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లాలో సంజౌలి మసీదు వివాదం కొనసాగుతోంది. ఈ మసీదును అక్రమంగా నిర్మించారంటూ హిందూ సంఘాలు, స్థానికులు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ మసీదును కూల్చివేయాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో మసీదు కూల్చాలంటూ ఆందోళన చేపట్టిన నిరసనకారులపై పోలీసులు లాఠీచార్జ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి నిరసనగా నేడు హిమాచల్ వ్యాప్తంగా హిందూ సంఘాలు బంద్‌కు పిలుపునిచ్చాయి.ఈ మేరకు హిందూ సంఘాల ఆధ్వర్యంలో స్థానికులు ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతున్నారు. ఈ ఆందోళనల నేపథ్యంలో సిమ్లా, కులు సహా ప్రధాన నగరాల్లో దుకాణాలను మూసివేశారు. మరోవైపు బంద్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అన్ని ప్రాంతాల్లోనూ పోలీసులు భారీగా మోహరించారు.